విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
అనుభవం ఉన్న విలేకరులు కావలెను..
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు
అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై
పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే
సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్: పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు వెంటనే సం|| సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 14-02-2025 | సంపుటి: 11 సంచిక: 37 | పేజీలు: 8 వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

**రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం**
**ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు**
**ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్**
**చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస**



వాషింగ్టన్,ఫిబ్రవరి13, అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు.అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు.


# వల్లభనేని వంశీని అరెస్టు చేసిన పోలీసులు



అమరావతి,ఫిబ్రవరి13, వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వల్లభనేని వంశీని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్‌లో ఆయన ఇంటికి చేరుకున్న పోలీసులు, నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఆయనను తరలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై వైసీపీ నేతలు దాడి చేశారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వంశీ నిందితుడిగా ఉన్నారు. కొన్ని రోజుల క్రిందటే వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పట్నుంచి వంశీ కోసం గాలిస్తున్నారు. వంశీ ఆచూకీ పోలీసులకే కాదు.. సొంత పార్టీ నేతలకు కూడా తెలియలేదు. 2023, ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ కార్యాలయంపై అప్పటి ఎమ్మెల్యే వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. సుమారు 5 గంటలపాటు టీడీపీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. దీనిపై అప్పట్లో టీడీపీ నాయకులు కేసులు పెట్టినా పోలీసులు విచారణను అటకెక్కించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ కేసు ఊపిరిపోసుకుంది. అప్పట్లో విధ్వంసం సృష్టించిన వారిలో 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# టీవీకేలో అనుబంధ విభాగాలు.. ప్రకటించిన అధ్యక్షుడు విజయ్

చెన్నై: హీరో విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం బలోపేతంలో భాగంగా కొత్తగా 28 అనుబంధ విభాగాలను నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలే రెండో యేడాదిలోకి అడుగుపెట్టిన టీవీకేను 2026లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై విజయ్ దృష్టిసారించారు. ఇందులో భాగంగా తాజాగా 28 అనుబంధ విభాగాలను ఏర్పాటు చేశారు.ఇప్పటిరకు ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా హిజ్రాలకు కూడా ఓ విభాగాన్ని టీవీకేలో ఏర్పాటు చేయడం గమనార్హం. ఆ పార్టీ విభాగాలను ఓసారి పరిశీలిస్తే మీడియా వింగ్‌తో పాటు ఐటీ, న్యాయవాదులు, ప్రచార, ప్రతినిధులు, సభ్యత్వ నమోదు, శిక్షణ, కార్యకర్తల నైపుణ్య అభివృద్ధి, పర్యావరణం, హిస్టరీ, రీసెర్చ్, ఇన్ఫర్మేషన్, హిజ్రాల వింగ్, దివ్యాంగులు, యువజన, విద్యార్థి, మహిళలు, యువతులు, చిన్నారులు, కార్యకర్తలు, వ్యాపారులు, జాలర్లు, చేనేత కార్మికులు, పదవీ విరమణ, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ప్రవాస భారతీయులు, వైద్యం, రైతులు, సాంఘిక, సంస్కృతి, సాంప్రదాయం, స్వచ్ఛంధకారులు, అఖిల భారత దళపతి



విజయ్ మక్కల్ ఇయ్యక్కం వంటి మొత్తం 28 విభాగాలను ఏర్పాటు చేశారు. ఈ జాబితాను భారత ఎన్నికల సంఘానికి టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ సారథ్యంలోని టీవీకే బృందం సమర్పించనుంది.

# ఒంగోలు గిత్తకు 41 కోట్లు... సిఎం చంద్రబాబు హర్షం

అమరావతి,ఫిబ్రవరి13: ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు గిత్త రూ.41కోట్లు పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక వారసత్వం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. ఇది తెలుగువారికి గర్వకారణమని సిఎం అన్నారు. ఈ జాతి పరిరోణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మిలమిల మెరిసే తెల్లటి శరీరం.. చలి, వేడిని తట్టుకునే శరీరతత్వం.. చూపరులను ఆకట్టుకునే మూపురం.. రంకెల్లో రాజసం.. ఒంగోలు జాతి పశువుల పేరెత్తగానే జంతు ప్రేమికుల కళ్లెదుట కదలాడే దృశ్యాలివి. అటువంటి వాటికి పుట్టినిల్లు ప్రకాశం జిల్లా. బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ.41 కోట్ల ధర పలికింది.

# ఫరూక్ కార్యాలయం ముందు గ్రామస్థుల ధర్నా

**ఇళ్ల స్థలాలపై న్యాయం చేయాలన్న కానాల గ్రామస్థులు**
**అందరికీ న్యాయం చేస్తామని మంత్రి హామీ**

నంద్యాల,ఫిబ్రవరి13: అర్హులైన, న్యాయమైన లబ్దిదారులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర న్యాయ శాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ అన్నారు. కానాల గ్రామానికి చెందిన జగనన్న కాలనీ లబ్దిదారులు గురువారం మంత్రి ఫరూక్ కార్యాలయం కు చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించారు. దీనితో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది.. పోలీసులు జోక్యం చేసుకొని ఇక్కడ నుండి వెళ్లిపోవాలని చెప్పినా లబ్దిదారులు వినిపించుకోలేదు. చివరకు మంత్రి ఫరూక్ ఆందోళన చేస్తున్న లబ్దిదారుల వద్దకు వచ్చి వారి సమస్యలను విన్నారు. గతంలో కాంగ్రెస్, వై సీపీ ప్రభుత్వాలు తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇతరులకు కేటాయించారని, ఈ స్థలాల్లోకి రావద్దంటు రెవిన్యూ అధికారులు పోలీసులను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన చెందారు. అలాగే స్థానిక టీడీపీ నాయకులకు ఇక్కడ స్థలాలు లేవు.. వారి కోసం తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను, ఈ కాలనీలను వాడుకుంటామని అంటున్నారని కానాల ప్రజలు మంత్రతికి తెలిపారు. ఒకవేళ తమకు అక్కడే ఇళ్లు కావాలంటే 50 వేలు ఇవ్వండంటూ టిడిపి నేతలు బెదిరింపులకు దిగుతున్నారని, తమ స్థలాలు తమకే ఇవ్వాలని తాము ఇళ్లు కట్టుకుంటామని లబ్దిదారులు మంత్రి ఫరూక్ దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.. కానాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జగనన్న కాలనీ, ఇందిరమ్మ కాలనీ లలో ఎవరైతే నిజమైన అర్హులైన లబ్దిదారులు ఉన్నారో వారికి తప్పకుండా స్థలాన్ని కేటాయించి, ఇల్లు కూడా నిర్మిస్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు . సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ వార్తలు వస్తున్నాయని వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

# తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

**స్వామిమలై క్షేత్రంలో స్వామినాథన్ దర్శనం**



తంజావూరు,ఫిబ్రవరి13: దక్షిణ భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తన పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు చేరుకున్నారు. కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి వెళ్లిన ఆయన.. శ్రీ స్వామినాథ స్వామిని దర్శించుకున్నారు.. స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం చుట్టారు. కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు.. ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై.. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు పవన్.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్.. సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.. పంచ హారతులిచ్చారు..

# వల్లభనేనిని వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో?

**ఆయనపై ఏ కేసుందో అర్థంకావడం లేదు**
**మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శలు**



గుంటూరు,ఫిబ్రవరి13: గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు ఎందుకు అరెస్టు చేశారో అర్థం కాలేదు అని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వంశీ టీడీపీ కార్యాలయ దాడి ఘటనలో బెయిలుపై ఉన్నారు.. ఆయన అరెస్టు పట్ల అందరం దిగ్భ్రాంతి చెందాం.. టీడీపీ దాడి ఘటనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి మెజిస్ట్రేట్ వద్దకు వెళ్ళి తాను అసలు ఫిర్యాదు చేయలేదని చెప్పారు.. టీడీపీ వాళ్ళు దొంగ కేసు పెట్టించారని తెలుసుకున్నారు.. ఇది ఒక ఫాల్స్ కేసు అని ప్రపంచానికి తెలిసిందని ఆయన పేర్కొన్నారు. వెంటనే వాళ్ళ సోదరుడిని బెదిరించి మరో తప్పుడు కేసు పెట్టించారు.. వంశీ టీడీపీ నేతలను దూషించటం ఏంటని వాళ్ళు కక్ష్య కట్టారు.. ఎన్నోసార్లు న్యాయస్థానాలకు వెళ్లిన వంశీ బెయిలు తెచ్చుకోగలిగారు.. టీడీపీ వాళ్ళు పోలీసులతో కుమ్మక్కై ఇదంతా చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇక, పోలీసులు వల్లభనేని వంశీని కలవకుండా అతడి భార్యను అనుమతించడం లేదని మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. మేము మా రిప్రెసెంటేషన్ ఇవ్వటానికి అపాయింట్మెంట్ తీసుకుని వచ్చాం.. టైం ఇచ్చిన డీజీపీ మమ్మల్ని కలవలేదన్నారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి కారు డ్రైవర్ ని తిట్టి ఆయన మీదే కేసు పెట్టాలని చింతమనేని ప్రభాకర్ చూస్తున్నారని పేర్కొన్నారు. డ్రైవర్ ను చింతమనేని తిట్టిన వీడియోలు రాష్ట్రం మొత్తం చూశారు.. అయినా తిరిగి ఆయన మీదే కేసులు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు.. టైం ఇచ్చిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మా రెప్రజెంటేషన్ తీసుకోకుండా వెళ్ళిపోయారు.. కార్యాలయంలో ఎవరినైనా మా రెప్రజెంటేషన్ తీసుకోమని కోరాం.. ఏ అధికారి కూడా మా రెప్రజెంటేషన్ తీసుకోలేదు..

# వల్లభనేని అరెస్ట్ కక్షపూరిత చర్య

**రాజకీయాల్లో ఇలాంటివి పనికిరావ్వు**
**మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ**

విశాఖపట్టణం,ఫిబ్రవరి13: వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.కేసు వెనక్కు తీసుకుంటే మళ్ళీ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని.. ఇలాంటివి రాజకీయాలలో సరికాదని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీ పై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు . గురువారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. ఋషికొండ భవనాలు ప్రభుత్వ కట్టడాలు.,. నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మండలిలో ప్రశ్నిస్తామని.. శాసనసభ విషయంలో పార్టీ వైఖరిని తమ వాళ్ళను అడిగి చెప్తానని.. తనకు తెలియని విషయాన్ని తెలుసుకొని చెప్తానని అనడంలో తప్పు లేదు కదా అని బొత్స అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసుకోలేకపోయారని బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంకా వేసవి రాకుండానే పవర్ కట్స్ విధిస్తున్నారని, వైసీపీ హయంలో స్కూల్స్ మూసేసారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు ÷ల్స్ క్లియరింగ్ ఎందుకు ఆలస్యం అవుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు కదా అని బొత్స ప్రశ్నించారు.



# సంపాదకీయం

శుక్రవారం 14-02-2025

## నేరరాజకీయాలపై సుప్రీం కొరడా...

ఈ దేశంలో ఎవరికీ లేనన్ని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకు ఉన్నాయి. చట్టాలు చేసే వారిగా చట్టసభ ప్రతినిధులుగా వారిదే ఫైనల్. చేసిందే చట్టం, చెప్పిందే వేదం అన్నట్లుగా ఉంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా దోషిగా తేలి ఆరేళ్ల పాటు పోటీకి అనర్హత వేటు తర్వాత తిరిగి మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కుతోంది. ఇది ఎలా సాధ్యం? చట్టాలు ఉల్లంఘించిన వారికి మళ్లీ చట్టాలు చేసే పవిత్రమైన బాధ్యత ఎలా అప్పగిస్తారు? చట్టాలు చేసే వాళ్లు ఎంత పవిత్రంగా ఉండాలి? ఇదీ సుప్రీం కోర్టు ఆందోళన.ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగానికి రాజీనామా చేసి నామినేషన్ వేయాల్సిందే. ఇలా సవాలక్ష రూల్స్ ఉంటాయి. అదే ప్రజాప్రతినిధి విషయమే తీసుకుంటే ఎమ్మెల్యేగా ఉంటే ఆ పదవికి రాజీనామా చేయకుండానే ఎంపీకి పోటీ చేయొచ్చు. ఇలా వీరికి సవాలక్ష వెసులుబాట్లు ఉంటాయి. ఒకరికి అలా.. ఒకరికి ఇలా.. ఎందుకిలా? రూల్స్ అన్నీ ఇతరులకే. కానీ చట్టసభలకు పోటీ చేసే వారికి మాత్రం ఇవేవీ లేవు. ఒకవేళ తప్పు చేసి కోర్టుల్లో దోషిగా తేలినా సరే ఆరేళ్ల బ్యాన్ ఉంటుంది.ఆ తర్వాత షరా మామూలే. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేయొచ్చు. మళ్లీ చట్టాలు చేసే చట్టసభల్లో అడుగు పెట్టొచ్చు. ఇదీ ఇప్పటి వరకు ఉన్న లెక్క. మరి రాబోయే రోజుల్లో పరిస్థితి మారుతుందా? లేటెస్ట్ గా సుప్రీం కోర్టు ముందుకొచ్చిన మ్యాటర్ కీలకంగా మారింది. అత్యున్నత న్యాయస్థానం చేసిన కీలక వ్యాఖ్యలు కూడా అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేసింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. ఈ సందర్భంగా జరిగిన ఎంక్వైరీలో కీలక వాద ప్రతివాదాలు జరిగాయి. ఒక కొత్త చర్చకు తెరలేచింది.నేరాలు చేసి, దోషులుగా తేలిన వారు ఆరేళ్ల నిషేధం తర్వాత పవిత్రంగా అయిపోతారా? అన్న చర్చ తెరపైకి వచ్చింది. చట్టాలు చేసి అవే చట్టాలను ఉల్లంఘించిన వారు మళ్లీ పోటీ చేసేందుకు ఎలా అనుమతిస్తారన్నది సుప్రీం కోర్టు ప్రశ్న. ఇది జనం ప్రశ్న కూడా. సమాజంలో ఎవరికీ లేని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకే ఎందుకు అన్నది స్ట్రెయిట్ పాయింట్.అసలు మీ అభిప్రాయం చెప్పండి అని సుప్రీం కోర్టు అటు కేంద్రాన్ని, ఇటు ఎన్నికల సంఘానికి సూచించింది. 3 వారాల్లోగా సమాధానం కోరింది. ఒకవేళ కేంద్రం, ఈసీ జవాబు చెప్పకపోయినా ఈ ఇష్యూను ముందుకు తీసుకెళ్తామని ధర్మాసనం క్లారిటీ ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి 4 కి కోర్టు వాయిదా వేసింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి దోషిగా తేలితే, అతడు జీవితాంతం సర్వీసుకు దూరంగా ఉంటాడు. మరి దోషిగా తేలిన వ్యక్తి పార్లమెంటుకు ఎలా తిరిగి రాగలడు? చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాలను ఎలా తయారు చేయగలరు అని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది వాలిడ్ పాయింట్. దీనిపై ఆలోచన చేయాల్సింది కేంద్రం, ఎన్నికల సంఘమే.ప్రజాప్రతినిధులపై చాలా కేసులు ఉంటాయి. అందులో తీవ్రమైనవి కూడా ఉంటాయి. అలాంటి వాటి విచారణ అయితే నత్తనడకన సాగుతున్నాయి. వీటిపైనా సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. ఏళ్లకేళ్లు ఈ విచారణలు ఏంటని ప్రశ్నించింది. రాష్ట్రాల్లో విచారణ పదే పదే వాయిదా పడుతుందని, అందుకు కారణాలను కూడా చెప్పలేని పరిస్థితి ఉందని అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులు ఇంకా ఏర్పాటు చేయని రాష్ట్రాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అంతే కాదు తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని రాజకీయ పార్టీల్లో కీలక పదవుల్లో ఉండకుండా ఎన్నికల సంఘం ఒక నిబంధనను చేయలేదా అని హన్సారియా కోర్టుకు సూచించారు.అటు న్యాయవాది బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ 2016లో నేరచరిత్ర ఉన్న వారు పోటీ చేసే విషయంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిలో 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేశారు. పొలిటికల్ పార్టీలు క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను గుర్తించి వారినే ఎందుకు పోటీకి దింపలేకపోతున్నాయన్న పాయింట్ ను వివరిస్తున్నారు. దోషులుగా తేలిన పొలిటీషియన్స్ ను పోటీ నుంచి లైఫ్ టైమ్ బ్యాన్ చేయాలని, వారిపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఉపాధ్యాయ్ తరపు లాయర్ సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు.ఒకవైపు సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఇంకోవైపు పిటిషన్ల సంగతి ఒకలా ఉంటే.. రాజకీయ వర్గాల వాదన మరోలా ఉంటోంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థిని అణగదొక్కేందుకు కక్షపూరితంగా కేసులు పెడితే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నారు. అలాంటి సందర్భాల్లో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంటుందంటున్నారు. అటు క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వారు ఎన్నికల్లో పోటీ చేయడం లేదా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడంపై లైఫ్ టైమ్ బ్యాన్ విధించాలనే ఆలోచనను 2020 డిసెంబర్‌లో సుప్రీంకోర్టులో న్యాయ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తిరస్కరించింది.అత్యాచారం, హత్య వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలిన 46 నుంచి 48 శాతం మంది 2-3 ఏళ్ల శిక్ష అనంతరం ఎంపీ/ఎమ్మెల్యేగా ఎన్నికై తిరిగి చట్టసభలకు వస్తున్నారని.. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్లకు సవాల్‌గా పరిణమించిందని పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వికాస్ సింగ్ అంటున్నారు. అమికస్ క్యూరీ. దీనిపై జస్టిస్ మన్మోహన్ స్పందిస్తూ.. శిక్షపడిన వారు పార్టీ పదవుల్లో ఉండొద్దని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తోనో పార్టీని నిర్వహిస్తారని చెప్పడం ఇక్కడ వ్యవస్థల్లో ఏం జరుగుతుందన్నది తేలుతున్న విషయం.

# కారు పార్టీ ఎందుకిలా

హైదరాబాద్, ఫిబ్రవరి 13,తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. ఉత్తర తెలంగాణ పరిధిలో జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను జాతీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించి? దూకుడుగా ప్రచారాన్ని నిర్వహిస్తోంది. మరోవైపు బీజేపీ సైతం అంజిరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది.ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం అందరికంటే ముందే బీజేపీ అభ్యర్థిని ప్రకటించి? ప్రచారాన్ని కూడా షురూ చేసింది. ఈ ఎన్నికల్లో తమదే విజయమని చెబుతోంది. అయితే కాంగ్రెస్ నుంచి ఒక్కరిద్దరూ టికెట్ కోసం ప్రయత్నించినప్పటికీ?. చివరగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ నుంచి అధికారిక ప్రకటన రావటంతో నరేందర్ రెడ్డి? ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో విజయం సాధించి? కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ ఇస్తానని చెబుతున్నారు. పార్టీ అధినాయకత్వం కూడా? గ్రాడ్యుయేట్ స్థానాన్ని గెలుచుకుని సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని పావులు కదుపుతోంది.ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బీజేపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోగా? ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్ మాత్రం దూరంగా ఉంటోంది. ఇప్పుడిదే రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయంలో బీఆర్ఎస్ ను టార్గెట్ చేస్తూ?. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రశ్నలు కూడా సంధిస్తున్నాయి.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. గ్రాడ్యుయేట్లు ఓటు వేసే ఈ ఎన్నికల్లో? బీఆర్ఎస్ దూరంగా ఉండటంపై అనేక విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత జరిగిన నల్గొండ- ఖమ్మం- వరంగల్ గ్రాడ్యుయేట్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పోటీ చేసింది. రాకేశ్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించి? భారీ స్థాయిలోనే ప్రచారం చేసింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించారు. అధికారంలో ఉండగా జరిగిన? రంగారెడ్డి - మహబూబ్ నగర్ - హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ బీఆర్ఎస్ పోటీ చేసి విజయం కూడా సాధించింది.నాటి ఉద్యమ కాలం నుంచి నేటి వరకు కూడా ఉత్తర తెలంగాణపై బీఆర్ఎస్ ఎప్పుడూ ఫోకస్ చేస్తూనే ఉంటుంది. ఇక్కడ జరిగిన అనేక ఎన్నికల్లోనూ తిరుగులేని ఆధిపత్యాన్ని కూడా ప్రదర్శిస్తూ వచ్చింది. అలాంటి బీఆర్ఎస్?. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండటంపై అనేక భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత వచ్చిందని బీఆర్ఎస్ బలంగా చెబుతోంది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులనేకాదు ప్రతి ఒక్కరిని కూడా మోసం చేసిందని ఆరోపిస్తోంది. నియోజకవర్గాల్లో భారీ సభలను నిర్వహిస్తూ? ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. వచ్చేది తమ ప్రభుత్వమేనంటూ ధీమాను కూడా వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వ తీరుపై దూకుడుగా ముందుకెళ్తున్న బీఆర్ఎస్?. కీలకమైన పట్టభద్రుల ఎన్నికల విషయంలో మాత్రం వెనకడుగు వేయటం చర్చనీయాంశంగా మారింది. నిజంగానే ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంటే.. పోటీ చేసి గెలవొచ్చు కదా అంటూ బీఆర్ఎస్ కు కాంగ్రెస్ నేతలు సవాల్ విసురుతున్నారు.బీజేపీ అభ్యర్థి విజయం కోసమే బీఆర్ఎస్ పోటీ చేయటం లేదనే వాదనను కూడా హస్తం నేతలు వినిపిస్తున్నాయి. కట్ చేస్తే? కాంగ్రెస్ విజయం కోసం బీఆర్ఎస్ పోటీ చేయటం లేదంటూ బీజేపీ నేతలు కూడా కార్నర్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయటం లేదనే ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ ఎన్నికల్లో పోటీపై బీఆర్ఎస్ వాదన మరోలా ఉంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందటంతో ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. ఈ ఎన్నికల్లో ఎవరితోనూ లోపాయికారీ ఒప్పందం లేదని చెబుతోంది. ఆ పార్టీ మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ. తాము ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొనలేదని?. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పోటీ చేయకపోవటం గతంలో కూడా పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.మొత్తంగా ఉత్తర తెలంగాణ వేదికగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోవటం అనేక ప్రశ్నలు తలెత్తున్నాయి. వీటిని కారు పార్టీ నేతలు కొట్టిపారేస్తున్నప్పటికీ?. కాంగ్రెస్, బీజేపీ నుంచి మాత్రం ప్రశ్నలు ఆగేలా లేదు..!

# కుంభమేళకు హెలికాప్టర్ సేవలు



లక్నో, ఫిబ్రవరి 13,మహాకుంభమేళా ఈ సారి కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు కోట్ల సంఖ్యలో వెళ్తున్నారు. ఇప్పటికే దాదాపు 42 కోట్ల మంది కుంభమేళాలో పాల్గొని.. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు సమాచారం. అయితే.. దేశవిదేశాల నుంచి భక్తులు కుంభమేళాలో పాల్గొనేందుకు వస్తుండటంతో.. ఉత్తరప్రదేశ్‌కు వెళ్లే దారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల అయితే.. వంద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ముందుకు వెళ్లే పరిస్థితి లేదని.. దాదాపు 300 కిలో మీటర్లు ట్రాఫిక్ జామ్ అవ్వడంతో.. చాలా మందిని వెనక్కి వెళ్లిపోవాల్సిందిగా భక్తులకు పోలీసులు సూచినలు చేస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంత భారీ ఎత్తున్న భక్తులు కుంభమేళా కోసం వెళ్తున్నారు.చాలా మంది మార్గమధ్యలోనే ట్రాఫిక్‌లో గంటల తరబడి ఇరుక్కుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. ప్రయాగ్‌రాజ్ ఏయిర్ పోర్టు నుంచి త్రివేణి సంగమం వరకు హెలికాప్టర్ సేవలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ ఎకో టూరిజం డెవలప్‌మెంట్ బోర్డు, ఫ్లై ఓలా భాగస్వామ్యంతో ఈ హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. విమానం ద్వారా.. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే భక్తులు.. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా త్రివేణి సంగమానికి చేరుకోవడానికి వీలు లేకపోవడంతో హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. రోడ్డు మార్గంలో వెళ్తే.. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ కారణంగా గంటలకు గంటల సమయం పడుతోంది.ప్రయాగ్‌రాజ్ నుంచి నేరుగా త్రివేణి సంగమం వరకు ఏర్పాటు చేసిన ఈ హెలికాప్టర్ సేవలు మాత్రం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం. ఎయిర్‌పోర్టులో దిగి 23.7 కిలో మీటర్ల దూరంలో ఉన్న త్రివేణి సంగమానికి హెలికాప్టర్‌లో డైరెక్టుగా వెళ్లాలంటే.. ఒక్కో ప్రయాణికుడు రూ.35 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందులోనే హెలికాప్టర్ ఛార్జీ, బోట్ ట్రాన్స్‌పోర్ట్, ఇతర సేవలు కూడా ఇస్తారు. ఈ హెలికాప్టర్ సేవలు ఉపయోగించుకోవాలంటే ముందుగానే ఫ్లై ఓలా వెబ్‌సైట్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ సేవలు అప్ అండ్ డౌన్ ఉంటాయి. రూ.35 వేలతో టిక్కెట్ బుక్ చేసుకుంటే.. ఎయిర్ పోర్ట్ నుంచి త్రివేణి సంగమానికి తీసుకెళ్లి.. పుణ్యస్నానాలు ఆచరించి, ఇతర కార్యక్రమాలు ముగించుకున్న తర్వాత తిరిగి ఎయిర్ పోర్ట్‌కు తీసుకెళ్తారు.ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పలు ఘాట్లు ఉన్నప్పటికీ భక్తులు ఎక్కువగా త్రివేణి సంగమంలోనే పుణ్యస్నానాలు ఆచరించేందుకు మక్కువ చూపుతున్నారు. అందుకు కారణం ఏంటంటే.. మూడు నదులు(గంగా, యమునా, సరస్వతి) కలిసే ప్రదేశాన్నే త్రివేణి సంగమం అంటారు. హిందూ ధర్మ ఆచారం ప్రకారం సాగర మథనం జరిగిన సమయంలో ఇదే ప్రదేశంలో అమృతం వచ్చినట్లు భక్తులు విశ్వసిస్తారు. ఆ కారణంగానే ఇక్కడ పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు...

# తీరనున్న కమల్ కల...



చెన్నై, ఫిబ్రవరి 13,తమిళ సూపర్ స్టార్, విలక్షణ నటుడు కమల్ హాసన్ రాజ్యసభలోకి అడుగుపెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ కమల్‌ను రాజ్యసభకు నామినేట్ చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది జులైలో జరిగే రాజసభ్య ఎన్నికల్లో డీఎంకే తమ అభ్యర్థిగా కమల్‌ను ప్రతిపాదించే అవకాశం ఉంది. ఇప్పటికే తమిళనాడు మంత్రి పీకే సేకర్ బాబు కమల్ హాసన్‌తో ఆయన నివాసంలో బుధవారం భేటీ అయ్యారు. రాజ్యసభ అంశం గురించే వీరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా కమల్ హాసన్ మక్కల్ నిధి మయం(ఎంఎన్ఎం) పేరుతో రాజకీయ పార్టీ స్థాపించి.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ పొత్తులో భాగంగానే ఎంఎన్ఎంకు ఒక రాజ్యసభ సీటును కేటాయించనుంది డీఎంకే.ఆ పార్టీతో పొత్తు పెట్టుకునే సమయంలో దేశ భవిష్యత్తు కోసం ఆలోచించి.. కూటమి కడుతున్నట్లు వెల్లడించారు. 2024 సమయంలో డీఎంకేకు మద్దతు ఇచ్చిన కారణంగా కమల్ హాసన్‌కు రాజ్యసభ సీటు ఇచ్చేందుకు గతంలోనే తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. జూన్‌లో మొత్తం ఆరు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ముగియనుంది. దీంతో జులైలో డీఎంకే తరఫున కమల్ హాసన్‌ను నామినేట్ చేయాలనే స్టాలిన్ ఆలోచనను మంత్రి సేకర్ బాబు, కమల్‌తో పంచుకున్నట్లు తెలుస్తోంది. మరి అన్ని అనుకున్నట్లు జరిగితే.. కమల్ హాసన్‌ను త్వరలోనే రాజ్యసభ ఎంపీగా చూడొచ్చు. కమల్ అభిమానులుఆయనను ఎంపీగా చూడాలని ఆశపడుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. రాజకీయా పార్టీ పెట్టి 2021లోతమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన కమల్ హాసన్ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు. అలాగే అర్బన్ లోకల్ ఎలక్షన్స్ బరిలోకి దిగి 140 చోట్లా పోటీ చేస్తే.. ఒక్కచోట కూడా గెలుపొందలేదు. కానీ గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాత్ర డీఎంకేకు పూర్తి మద్దతు ఇచ్చిన కమల్.. ఆ పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. అనేక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని దేశం కోసం డీఎంకేను గెలిపించాలని కోరారు. అప్పుడు కమల్ పడిన కష్టానికి ఇప్పుడు రాజ్యసభ సీటు ఇచ్చి గౌరవించాలని డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ భావిస్తున్నట్లు సమాచారం.

# దోస్త్.. తరహాలో జోస్త్...

హైదరాబాద్, ఫిబ్రవరి 13, ) తెలంగాణలోని జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు కీలక ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరానికి (2025-26) సంబంధించి అనుబంధ గుర్తింపు కోసం నోటిఫికేషన్ కూడా ఇవ్వనందున.. ఇప్పుడే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు చేపట్టవద్దని ప్రైవేట్ ఇంట్ కాలేజీలను ఇంటర్ బోర్డు ఆదేశించింది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.కళాశాలలకు అఫిలియేషన్ ఇచ్చిన తర్వాత గుర్తింపు పొందిన కాలేజీల వివరాలను అధికారిక వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతామని, ప్రవేశాల షెడ్యూల్ జారీచేసిన తర్వాత వాటిలో మాత్రమే చేరాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు బోర్డు సూచించింది. కళాశాలలు పీఆర్వోలను నియమించుకొని ఇప్పుడే ప్రవేశాలు చేపట్టాయని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఇంటర్ బోర్డు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.కొత్త అకడమిక్ సెషన్‌కు ఇంటర్ బోర్డు ఇచ్చే షెడ్యూలు ప్రకారంగానే.. ప్రవేశాలు చేపట్టాలని, ఇందుకు విరుద్ధంగా ప్రవేశాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల చేయకముందే కాలేజీలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టొద్దని జూనియర్ కాలేజీల యాజమన్యాలకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు కూడా ఇంటర్ బోర్డు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. తెలంగాణలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలను దోస్త్ విధానం ద్వారా నిర్వహిస్తున్న సంగతి విదితమే. అయితే ఇంటర్ ప్రవేశాలకు కూడా ఇదే తరహాలో 'జోస్ట్ ' ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కసరత్తు చేస్తోంది. పదోతరగతిలో ఈ సారి గ్రేడింగ్ విధానం ఉండదు. గతంలో మాదిరిగానే మార్కులతో ఫలితాలను ప్రకటించనున్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసమే మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. జోస్ట్ విధానంలో 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు జూనియర్ కళాశాలలను ఆన్‌లైన్‌లో ఆప్షన్లు పెట్టుకోవచ్చు. అలాగే మెరిట్ ఆధారంగానే సీట్లను కాలేజీలను కేటాయిస్తారు. జోస్ట్ విధానం అమల్లోకి వస్తే.. ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫీజుల సంగతి ఎలా అనేది ప్రస్తుతం సమస్యగా మారే అవకాశం ఉంది. అదేవిధంగా నియంత్రణ ఉండాల్సి ఉంటుంది. ప్రైవేట్ కాలేజీలో ఇంటర్‌తో పాటు ఎప్‌సెట్, జేఈఈ మెయిన్, నీట్ కోచింగ్‌లు అదనంగా ఇస్తుంటారు. వీటికి ఫీజులు కూడా విద్యార్థులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ ఫీజుల విధానంపై త్వరలోనే ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను మార్చి 5 నుంచి మార్చి 24 వరకు నిర్వహించనున్నారు. అయితే ప్రథమ సంవత్సరం ప్రధాన పరీక్షలు మార్చి 19తో ముగియనుండగా.. ఫస్టియర్ ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు పరీక్షలు మార్చి 24తో ముగుస్తున్నాయి.

# రేషన్ కార్డుల కోసం పడిగాపులు

హైదరాబాద్, ఫిబ్రవరి 13,తెలంగాణలో రేషన్ కార్డుల కోసం జనం క్యూ కడుతున్నారు. మీ సేవ కేంద్రాల వద్దకు జనం బారులు తీరారు. గంటల తరబడి నిలబడి మరీ తమకు రేషన్ కార్డులు కావాలంటూ దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామసభలు జరిపినా అందులో కొందరికే రేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నా వారి దరఖాస్తులు ఏమయిపోయాయో? కూడా తెలియదు. మరోసారి మీ సేవా కేంద్రాల నుంచి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఒక్కసారిగా జనం పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన నాటి నుంచి కొత్త దరఖాస్తుల కోసం లక్షలాది మంది ఎదురు చూపులు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ రకంగా దరఖాస్తులను కోరలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తర్వాత రేషన్ కార్డులదారులు దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో తమకు తెలుపు రంగు రేషన్ కార్డులు కావాలంటూ ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డులుంటే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ దక్కుతాయన్న భావనతో పాటు తమకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా పైసా ఖర్చు లేకుండా ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందుతుందని భావించి రేషన్ కార్డుల కోసం ఎగబడుతున్నారు.ఇక విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్ మెంట్ వంటి పథకం కూడా అందాలంటే తెలుపు రంగు రేషన్ కార్డు అవసరం. అలాగే ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా ఈ కార్డు ముఖ్యం కావడంతో జనం దాని కోసం క్యూ కట్టారు. . మీ సేవా కేంద్రాలన్నీ హైదరాబాద్ లో కిటకిటలాడిపోతున్నాయి. మీ సేవా కేంద్రాల్లో వచ్చే వారిలో 90 శాతం రేషన్ కార్డుల కోసమే వస్తున్నారని చెబుతున్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించడంతో పాటు మార్చి నెల చివర వరకూ డెడ్ లైన్ విధించడంతో ఒక్కసారిగా జనం కార్డులు కావాలంటూ దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ఒకేసారి నాలుగు పథకాలను గ్రౌండ్ చేయడంతో అయితే ఎక్కువగా రేషన్ కార్డుల కోసమే అత్యధిక దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. వీటన్నింటినీ వడపోసి అర్హులైన వారిని గుర్తించి రేషన్ కార్డులు అందరికీ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. దీంతో తెలంగాణలో తెలుపు రంగు రేషన్ కార్డుకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.

# కవిత ఒంటరి...



హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో బీసీల్లో కాంగ్రెస్ పార్టీ మైలేజ్ వస్తుందని ఎమ్మెల్సీ కవిత ముందుగానే గ్రహించినట్లు ఉన్నారు. అందుకే కులగణనపై బీఆర్ఎస్ నుంచి ఎవరూ నోరు విప్పక ముందు నుంచే కవిత దానిపై స్పందిస్తున్నారు. కవిత యాక్షన్ ప్లాన్‌తో బీసీ ఓటు బ్యాంకు ఎక్కడ తనకు దూరమవుతుందో అన్న అనుమానంతో హడావిడిగా బీసీ ప్రజాప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వర్గంజ ఇప్పటికే బీసీ ఇష్యూతో ఎమ్మెల్సీ కవిత చాంపియన్‌గా అవతరించారని, సొంత పార్టీలోనే ఆమె పవర్ సెంటర్‌గా మారుతుండటం కేటీఆర్ వర్గానికి మింగుడు పడడంలేదని ఇంటర్నల్ టాక్. ఆ క్రమంలో ఆమెను ఒంటరిని చేయడానికి బీసీ అంశాన్ని ఎత్తుకుని ఆమెకు ఎజెండా లేకుండా చేయాలని కేటీఆర్ అండ్ కో భావిస్తున్నారంట. ఈ ఇష్యూతో అటు సీఎం రేవంత్ రెడ్డిని, ఇటు ఎమ్మెల్సీ కవితను ఎదుర్కోవచ్చని, ఇంకోవైపు బీసీల ఓటు బ్యాంకును ఆకర్షించవచ్చని కేటీఆర్ భావిస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఇంతకాలం బీసీ సంఘాలను పట్టించుకోని బీఆర్ఎస్.. ఇప్పుడు కులగణన అంశాన్ని టేకప్ చేసి తప్పులతడక అంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తుంది. త్వరలో జిల్లాల స్థాయిలో బీసీ సభలను నిర్వహించాలని భావిస్తోంది. పూలే యునైటెడ్ ఫ్రంట్ పేరుతో గతేడాది జనవరి 30న ఒక సంస్థను ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏడాది కాలంలో దాదాపు 80 బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కులాలవారీగా కూడా సంఘాల నేతలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇందిరా పార్కు దగ్గర నిర్వహించిన సభకు వివిధ కుల సంఘాల నుంచి మద్దతు లభించింది. పార్టీకంటే ముందే ఇష్యూను టేకప్ చేసిన కవిత ఈ అంశంలో పవర్ సెంటర్‌గా మారుతున్నారని కేటీఆర్ అనుమానిస్తున్నారంట. అందుకే ఆ అంశాన్ని టేకప్ చేసి కవితకు మాట్లాడే అవకాశం లేకుండా చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారంట. బీసీ ప్రజా ప్రతినిధులతో కేటీఆర్ నిర్వహిస్తున్న సమావేశాలకు ఆమెను ఆహ్వానించలేదు. త్వరలో బీసీ అంశంలో పార్టీ చేపట్టనున్న యాక్టివిటీని, జిల్లాల స్థాయిలో సభల నిర్వహణపై కేటీఆర్ రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారట. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చినప్పటి నుంచి ఆమెను పార్టీ యాక్టివిటీస్‌లో అంతగా ఇన్వాల్ కానీయడం లేదని పార్టీలోని ఓ వర్గం చెబుతున్న మాట. పార్టీ సమావేశాలకు సైతం ఆమెను ఆహ్వానించడంలేదంట. ఒకవేళ పిలిచినా వేదికపై మాట్లాడేందుకు చాన్స్ ఇవ్వడంలేదంటున్నారు. కేటీఆర్ వ్యూహంలో భాగంగానే కులగణన విషయమై శాసనమండలిలో మాట్లాడేందుకు మధుసూదనాచారి, ఎల్ రమణ, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌లకు మాత్రమే అనుమతి ఇచ్చారంట. అయితే బీసీ ఇష్యూలో పార్టీకంటే ముందుగానే కవిత చొరవ తీసుకుని డెడికేటెడ్ కమిషన్‌కు 33 పేజీల నోట్ ఇచ్చారని, సమస్యలను ప్రస్తావించారని ఆమె సన్నిహితులు గుర్తు చేస్తున్నారు.

## ఆ ప్రాంతాల్లో స్థలాలకు మంచి డిమాండ్

నల్గొండ, ఫిబ్రవరి 13, (న్యూస్ పల్స్)తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి సర్కార్ పెద్దపీట వేస్తోన్న సంగతి తెలిసిందే. కేంద్రం సహకారంతో పలు జాతీయ రహదారుల విస్తరణకు చర్యలు తీసుకుంటుంది. తాజాగా రాష్ట్ర రహదారులపై కూడా ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో 4 లైన్ హైవేలు 1,151 కి.మీ., రెండు వరుసల (డబుల్ రోడ్లు) రహదారులు 12,836 కి.మీ., ఒక వరుస రహదారులు 16,013 కి.మీ. మేర అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి కొత్తగా రెండు వరుసల రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రస్తుతం కొన్ని మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు 898 కిలోమీటర్ల మేర సింగిల్ రోడ్లు ఉండగా.. వాటిని డబుల్ రోడ్లుగా మార్చాలని రోడ్లు, భవనాల శాఖ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఆవిర్భావం, కొత్త జిల్లాలు ఏర్పాటు తర్వాత జిల్లా, మండల కేంద్రాలకు మధ్య దూరం చాలా వరకు తగ్గింది. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ రకాల పనులు, వ్యాపారాలు, విద్యార్థుల చదువుల నిమిత్తం జిల్లా కేంద్రాలకు మండల కేంద్రాలతో పాటు వాటి పరిధిలోని గ్రామాల నుంచి రాకపోకలు ఎక్కువయ్యాయి. ప్రధానంగా 10 వేల నుంచి 25 వేల వరకు జనాభా ఉన్న మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే చాలా మండలాల్లో సింగిల్ రోడ్లు ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు నిర్మించాలని సర్కార్ భావిస్తోంది. వచ్చే నాలుగేళ్లలో వీటిని నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని దేవరకొండ నియోజకవర్గంలో 21.40 కి.మీ., ఆలేరులో 22.20 కి.మీ., భువనగిరిలో 20.90 కి.మీ. మేర నిర్మించనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని నారాయణఖేడ్‌లో 35.80 కి.మీ., దుబ్బాకలో 50.86 కి.మీ., , అలంపూర్‌లో 36.80 కి.మీ. నిర్మించనున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని వికారాబాద్‌లో 38 కి.మీ., పరిగిలో 22 కి.మీ మేర నిర్మించనున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఎల్లారెడ్డిలో 13.81 కి.మీ., కామారెడ్డిలో 6.76 కి.మీ. మేర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 88 కి.మీ., ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లిలో 52.73 కి.మీ., వేములవాడలో 44.80 కి.మీ., ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో 37.75 కి.మీ. మేర డబుల్ రోడ్లు నిర్మించనున్నారు

# బీసీ రిజర్వేషన్లు...

## తీర్మానం చేసి...కేంద్రంపై నెపం

హైదరాబాద్, ఫిబ్రవరి 13, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. అయితే ఇటీవల అసెంబ్లీలో రేవంత్ ప్రసంగించినప్పుడు రాజ్యాంగసవరణ అని ప్రకటించారు. ఇది అందరికీ తెలిసిన విషయం. అలా తెలిసి కూడా బీసీ డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని ప్రకటించారు. అంటే చేసి చూపించాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి ఉంటే కులగణన చేపట్టి..యాభై శాతం రిజర్వేషన్ల పరిమితిని రాజ్యాంగంలో ఎత్తివేసి అమలు చేసేవారేమో కానీ ఇప్పుడైతే ఆ చాన్సు లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే ఆ వర్గం వారు తిరుగుబాటు చేసే ప్రమాదం ఉంది. అయితే తమ ప్రయత్నం తాము సిన్సియర్ గా చేస్తున్నామన్న భావన కల్పించేందుకు కులగణన చేపట్టారు. అలాగే బీసీ డెడికేటెడ్ కమిషన్ ను నియమించారు. కలగణన వివాదాస్పదంగా మారడంతో రీ సర్వేకు నిర్ణయం తీసుకున్నారు. పేర్లు నమోదు చేసుకోని మూడు శాతం మంది కోసం రీ సర్వే అని చెబుతున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో కులగణన నివేదికను ప్రవేశ పెట్టారు. రీ సర్వేతో వచ్చే సమస్యలను అధిగమించి కొత్తగా నివేదిక తయారు చేయాల్సి ఉంది. పదేళ్ల కిందట కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో పోలిస్తే జనాభా తగ్గిపోయారని.. బీసీలను ఐదున్నర శాతం మేర తగ్గించారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. వీటన్నింటికీ చెక్ పెట్టేదుకు రీసర్వే నిర్వహిస్తున్నారు రీసర్వే కూడా పూర్తి అయిన తర్వాత అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు ఆమోదించే అవకాశం ఉంది. అలా ఆమోదించిన వెంటనే రిజర్వేషన్లు వస్తాయా అంటే.. చాన్స్ లేదని చెప్పుకోవచ్చు. అలా కల్పిస్తే రిజర్వేషన్ల పరిమితి యాభై శాతం దాటిపోతుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చెల్లవు. ఒక వేళ మొండిగా ఎన్నికల ప్రకటన ఇస్తే కోర్టు కేసుల్లో చిక్కుకుంటుందది. అసలు ఎన్నికలు జరగకుండా పోతాయి. అందుకే అసెంబ్లీలో నలభై రెండు శాతం రిజర్వేషన్ల తీర్మానం చేసి.. దాన్ని కేంద్రానికి పంపాలనుకంటున్నారు. ఆ తర్వాత జాతీయ నేతలందర్నీ కలిసి తెలంగాణలో ఓబీసీ రిజర్వేషన్లు 42 శాతం చేస్తున్నామని దానికి మద్దతు ఇవ్వాలి అడిగే అవకాశాలు ఉన్నాయి. అయితే కేంద్రం వద్ద ఇలాంటి తీర్మానాలు దాదాపుగా ప్రతి రాష్ట్రం నుంచి ఉన్నాయి. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో ఆయా తీర్మానాలను చేరిస్తే.. రిజర్వేషన్లు ఇవ్వొచ్చు. ఇలా చేయాలంటే రాజ్యాంగసవరణ చేయాలి. కేంద్రం అలాంటి ప్రయత్నం చేయదు. రాజకీయ అవసరాల కోసం పార్టీలు చేసే తీర్మానాలను పట్టించుకోవాల్సిన అవసరం ఉండదని అనుకుంటుంది. అందుకే కేటీఆర్ రేవంత్ ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. కేంద్రంపై నెపం వేసి తప్పించుకుంటామంటే కుదరన్నారు. రిజర్వేషన్ల సంగతి తేలే అవకాశం లేదు. అందుకే ఓ వైపు ప్రయత్నాలు చేసి... రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు ఇద్దామని రేవంత్ రెడ్డి సవాల్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైతే స్థానిక ఎన్నికలను కులగణన రీ సర్వే కోసం ఆపుతున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన తర్వాత జాతీయ నేతల్ని కలిసి తమ ప్రయత్నాలు తాము చేశామని చెప్పుకుని స్థానిక ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంది.

# హైదరాబాద్ లో ఆఫీస్ స్పేస్ కు ఫుల్ డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 13, అంతర్జాతీయ సంస్థల నుంచి డిమాండ్ పెరుగుతుండడం, పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతున్న తరుణంలో హైదరాబాద్ లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ అంచనాలకు మించి పెరిగిపోతుందని.. రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సర్వీసెస్ సంస్థ ? సీబీఆర్ఈ వెల్లడించింది. ఈ సంస్థ హైదరాబాద్ సాఫ్ట్వేర్ ఎంటర్ప్రైసెస్ అసోషియేషన్ సంయుక్తంగా విడుల చేసిన నివేదికలో.. దేశీయంగా మిగతా నగరాలతో పోల్చితే ఆఫీస్ స్పేస్ కు హైదరాబాద్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మారిందని ఈ నివేదిక వెల్లడిస్తోంది. రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇలానే పెరుగుతూ.. 2030 నాటికి 20 కోట్ల చదరపు అడుగులకు చేరుకుంటోందని వెల్లడించింది. ప్రస్తుతం నగరంలో 1.37 కోట్ల చదరపు అడుగుల మేర ఆఫీస్ స్పేస్ వినియోగంలో ఉన్నట్లు తెలిపిన ఈ నివేదిక.. గత పదేళ్లతో పోల్చితే దాదాపు మూడు రెట్ల ఆఫీస్ స్పేస్ హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చినట్లు తెలిపిందిప్రస్తుతం దేశంలో ఐటీ సహ ఇతర విభాగాల్లో అనేక సంస్థలున్న బెంగళూరు, దిల్లీ, చెన్నై వంటి నగరాల కంటే హైదరాబాద్ వైపు ఇంటర్నేషనల్ సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలిపిన సీబీఆర్ఈ నివేదిక.. ప్రధాన నగరాల్లో ఉన్న ఆఫీసు స్థలంలో హైదరాబాద్ వాటా 15%గా ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో 18శాతం గ్రీన్ సర్టిఫైడ్ ఆఫీస్ స్టాక్ గా పేర్కొంది. హైదరాబాద్ నగరంలో 2024లో 1.23 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ బుకింగ్ అయ్యింది. ఇందులో.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలటిక్స్ వంటి రంగాలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంట్ కు తీసుకున్నట్లు వెల్లడైంది. మొత్తంగా టెక్నాలజీ సంస్థల వాటానే 31% గా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో ఐటీ రంగాలకు చెందిన సంస్థల నుంచి 30- 35 శాతం డిమాండ్ ఉంటుండేది. కానీ.. ఇప్పుడు ఇతర రంగాల నుంచి సైతం పోటీ ఎక్కువ అవుతుండడం, ఆయా రంగాల సంస్థలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంటు కు తీసుకుంటుండడంతో ఐటీ సంస్థల వాటా తగ్గిపోతున్నట్లు నివేదిక తెలిపింది. మొత్తంగా హైదరాబాద్ నగరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా, బయో టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాల సంస్థలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు, ఇక్కర అద్దెలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి. రెండేళ్ల కాలంలోనే ఈ సంస్థల ఆఫీస్ స్పేస్ వినియోగంలో 12శాతం వృద్ధి రేటు నమోదైంది. గతేడాది ఆఫీస్ స్పేస్ తీసుకున్న మొత్తం సంస్థల్లో బీసీసీల వాటానే 43% గా ఉండడం ఆశ్చర్యపరుస్తోంది. ఈ సంస్థల ఏర్పాటులో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. జీసీసీల్లో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉంది. గత ఏడాదిలో 53 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాన్ని జీసీసీలు అద్దెకు తీసుకున్నాయి. రానున్న ఐదేళ్లల్లో హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ గిరాకీ 1.5 రెట్లు పెరుగుతుందని ఈ నివేదిక అంచనా వేస్తోంది.

ఈ స్థాయిలో ఆఫీస్ స్పేస్ పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రధాన కారణమని విశ్లేషించిన నివేదిక.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యపడుతోందని ప్రశంసించింది. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై నిరంతరం దృష్టి సారించడంతో పాటు, ఎఐ, రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో పెరుగుతున్న పెట్టుబడులతో హైదరాబాద్ కు ఈ డిమాండ్ ఏర్పాటినట్లు తెలుపుతోంది. అలాగే.. ఇక్కడి బలమైన ఎం/ఎమా పర్యావరణ వ్యవస్థ, నైపుణ్యం కలిగిన యువత లభిస్తుండడంతో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ఏర్పాటు సాధ్యమవుతోందని తెలిపింది. పైగా నగరంలో తక్కువ ధరల్లోనే అద్భుతమైన స్పేస్ అందుబాటులోకి రావడంతో పాటు ఇక్కడి వసతులు, వనరులు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకంగా పనిచేస్తున్నట్లు నివేదిక తెలిపింది.

# ఆదర్శనీయం.. ఈ ఆదర్శ దంపతులు

**మరణాంతరం నేత్రదానం చేయుటకు ముందుకు వచ్చిన దంపతులు**
**- దివ్యాంష్ రెండవ పుట్టినరోజు సందర్భంగా అంగీకారం**
**- కొడుకు, కోడలును చూసి, నేత్ర దానానికి ముందుకు వచ్చిన తల్లిదండ్రులు ...**
**- సత్కరించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు..**

కమాన్ పూర్ ఫిబ్రవరి 13, రామగిరి మండలంసెంటినరీ కాలనీలో నివసించే నితిన్ లహరి తమ కొడుకు దివ్యాన్ష్ రెండో పుట్టినరోజు సందర్భంగా నేత్రదానానికి ముందుకు వచ్చారుకొడుకు, కోడలు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించిన తల్లిదండ్రులు రామినేని వెంకటేశ్వర్లు సుజాత కూడా తమ మరణానంతరం నేత్ర, దానం చేస్తామని ప్రకటించారు. ఈ రెండు జంటలు తీసుకున్న ఆదర్శనీయమైన నిర్ణయం అందరికీ స్ఫూర్తినిచ్చింది. అందర్నీ అబ్బురపరిచిన ఈ సంఘటన పెద్దపల్లి జిల్ల సెంటినరీ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సెంటినరీ కాలనీలో నివసించే నితిన్ లహరిలు తమ కొడుకు దివ్యాంష్ రెండవ పుట్టినరోజు సందర్భంగా నేత్రదానానికి ముందుకు రాగా వారి తల్లిదండ్రులు కూడా మేము కూడా ఇస్తాం మన కుటుంబం మొత్తం ఆదర్శంగా నిలుద్దామని వారు కూడా ముందుకు వచ్చారు సందర్భంగా దంపతులు తీసుకున్న నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ చైర్మన్ ములుమూరు శ్రీనివాస్ డైరెక్టర్ గంట వెంకట్ రమణారెడ్డి గౌరవాధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, సమ్మయ్య అభినందించి, దంపతులకు అభినందన పత్రం అందజేసి సత్కరించారు. అనంతరం నేత్ర, అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడా నేత్ర దానం చేయడానికి ముందుకు వచ్చిన తీరు... నేటి దంపతులకు, సమాజానికి చక్కటి స్ఫూర్తి సందేశం ఇచ్చారని, చిన్నారి పుట్టినరోజు సందర్భంగా దంపతులు కూడా తీసుకున్న నిర్ణయం అభినంద నియమని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి సానా రామకృష్ణారెడ్డి తదితరులు కొనియాడారు. సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. . పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆదర్శ దంపతులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్ ప్రచార కార్యదర్శి వాసు కార్యదర్శి భీష్మాచారి అభినందించారు.

# 19 మంది మావోయిస్టులు లొంగుబాటు

భద్రాచలం.మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. తాజాగా 19 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట లొంగిపోయారు. గత కొన్ని ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తున్న వారుగా గుర్తించారు. దొంగలను పట్టుకున్న గ్రామస్థులుసంగారెడ్డి జిల్లాకర్ణాటక కు చెందిన దోపిడి ముఠాను గ్రామస్థులు పట్టుకుని చితకబాదారు. పుల్కల్ (మం) పెద్దారెడ్డిపేటలో తెల్లవారు జామున దోపిడీ దొంగల ముఠాను పట్టుకున్నారు. పెద్దారెడ్డిపేట, మంతూర్, రాయిపాడ్ గ్రామాల్లో దోపిడి దొంగల హల్చల్ చేసిన విషయం తెలిసిందే. గత నెల రోజులుగా గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పెద్దారెడ్డిపేట గ్రామ చౌరస్తా వద్ద ముఠాను కట్టేసి పోలీసులకు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. బుధవారం అర్ధరాత్రి అందోల్ మండలం నేరేడు గుంట చౌరస్తాలోని ఓ దుకాణంలో గ్యాస్ సిలిండర్ల చోరీ జరిగింది. ఈ ముఠా వట్ పల్లిలో రెండు బైక్లను అపహరించినట్లు సమాచారంభద్రాచలం ఏ ఎస్ పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో లొంగిపోయిన 19 మంది మావోయిస్టులను చేపించారు. లొంగిపోయిన వారంతా చత్తీస్-ఘడ్ లోని బస్తర్ ఏరియాకు చెందిన వారుగా పోలీసులు వెల్లడించారు.

# గ్రేటర్ లో స్టాండింగ్ కమిటీలకు దూరమేనా

నల్గొండ, ఫిబ్రవరి 13, తెలంగాణ రాజకీయాలు రోజు రోజుకు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధిస్తామని రంగంలోకి దిగిన బీఆర్ఎస్ పార్టీ.. అనూహ్యంగా ఓటమి పాలైంది. ఏమాత్రం అంచనాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అదే జోరు కంటిన్యూ చేయగా.. బీఆర్ఎస్ పార్టీ కనీసం ఒక్క సీటు కూడా గెలవకుండా ఘోరాతి ఘోరమైన పరాజయాన్ని మూటగట్టుకుంది. కాగా.. ఇప్పుడు పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండగా.. వాటికి దూరంగా ఉంటోంది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల మీద ప్రత్యేక దృష్టి పెట్టిన బీఆర్ఎస్.. మరి త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తుందా లేదా అన్నది ఆసక్తిరంగా మారిందికాగా.. ఈ అంశంపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈనెల 25న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు (ఫిబ్రవరి 12న) ఉదయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశం జరిగింది. సమావేశం అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 17లోపు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని తలసాని స్పష్టం చేశారు. పోటీ చేయాలా, వద్దా అప్పుడు చెబుతామని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. త్వరలోనే.. గులాబీ బాస్ కేసీఆర్‌తో బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశమవుతారని తెలిపారు. త్వరలో మాజీ సీఎం కేసీఆర్‌తో కార్పొరేటర్లు సమావేశం అవుతారు. రాష్ట్రంలో బీసీ మూమెంట్ చాలా ఎక్కువగా ఉందని తలసాని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం బీసీ జనాభా చాలా తక్కువగా ఉందని.. ఒరిజినల్ బీసీలు 57 శాతం కంటే ఎక్కువగా ఉన్నారని.. కానీ ప్రభుత్వం మాత్రం బీసీ జనాభాను తగ్గించి చూపించిందన్నారు. జనాభా తక్కువ చూపించడం ద్వారా బడ్జెట్ కేటాయింపులు కూడా తక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. బీసీలకు సీట్లు కూడా తక్కువగా వస్తాయన్నారు. రీసర్వే చేస్తే కేసీఆర్, కేటీఆర్ కూడా పాల్గొంటారని తలసాని ఆసక్తికర కామెంట్లు చేశారు. ఇదిలా ఉంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా ఎలాంటి ఫలితం వచ్చినా.. హైదరాబాద్‌లో మాత్రం బీఆర్ఎస్ తన హవా గట్టిగానే చూపిం చింది. కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకపోగా.. మొత్తం సీట్లు గులాబీ పార్టీనే కైవసం చేసుకుంది. అయితే.. తర్వాత చోటుచేసు కున్న పరిణామాలతో కొందరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు.. గులాబీ కండువా తీసేసి హస్తంతో దోస్తీ కట్టారు. అందులో.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవటంతో.. హైదరాబాద్‌లో కూడా బీఆర్ఎస్ బలం తగ్గినట్టయింది. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో గులాబీ పార్టీ పోటీ చేస్తుందా లేదా అన్నది ఆసక్తికర చర్చ నడుస్తోంది.

## డంపింగ్ యార్డ్ వద్దంటూ ఆందోళన

మెదక్, ఫిబ్రవరి 13,)ప్యారానగర్ డంపింగ్ యార్డ్ ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకొని తీరుతామని గుమ్మడిదల రైతులు పోరుబాట పట్టారు. మండలంలోని, ప్యారానగర్ దగ్గరలో ఉన్న 152 ఎకరాల భూముల్లో డంపింగ్ యార్డ్ పెట్టాలని జిహెచ్ఎంసి నిర్ణయించడంతో, రైతులలో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గుమ్మడిదలలోని అన్ని గ్రామాల్లో రైతులు మంచి కూరగాయలు పండిస్తుంటారు. ప్రతిరోజు ఈ మండలంలోని గ్రామాల నుండి సుమారుగా 20 టన్నుల కూరగాయలు బోయిన్పల్లి, కూకట్ పల్లి, షాపూర్ నగర్, మూసాపేట్ మార్కెట్ లకు వెళుంటాయి. సుమారుగా 2 వేల లీటర్ల పాలు కూడా ఇక్కడి రైతులు ప్రతిరోజు ఉత్పత్తి చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ చేపట్టడం వలన తమ ప్రాంతంలో గాలి, నీరు కాలుష్యం అవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. డంపింగ్ యార్డ్ ని ఎలాగైనా అడ్డుకుంటామని మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహిళా రైతులు, యువ రైతులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారుడంపింగ్ యార్డ్ విషయంలో కల్పించుకోవాలని రైతులు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు పోస్ట్ కార్డ్స్ పంపాలని నిర్ణయించారు డంప్ యార్డ్ చేపట్టడం వలన, తమకు ఏ విధంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయో వివరిస్తూ, డంప్ యార్డ్ వేరే ప్రాంతాలకు తరలించాలని వారు ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రిని కోరనున్నారు. ఇక్కడి రైతులు, జిల్లాలోని కాంగ్రెస్ లీడర్ల సహాయంతో, ముఖ్యమంత్రిని స్వయంగా కలవటానికి కూడా తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం ఇవేవి తమకు పట్టనట్టుగా, డంప్ యార్డ్ సైట్ కు రోడ్డు వేస్తున్నారు. జీహెచ్ ఎంసీ అధికారులు ఫారెస్ట్ ల్యాండ్ లో ఉన్న చెట్లు నరికి, డంప్ యార్డ్ కు రోడ్డు వేయటం గమనార్హం. తాము గ్రామాలకు రోడ్లు వేసుకోవటానికి అనుమతి ఇవ్వని అటవీ శాఖ అధికారులు, జీహెచ్ ఎంసీ చెట్లు కొట్టి రోడ్డు వేసుకోవడానికి ఎలా అనుమతి ఇచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జీహెచ్ ఎంసీ చేస్తున్న పనులను రైతులు అడ్డుకోకుండా, అక్కడ పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి తమ పని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ర్యాలీ. ప్యారానగర్ డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక పోరాటం పేరుతో ర్యాలీ నిర్వహించిన గ్రామస్తులు ర్యాలీలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు, గ్రామ యువకులు రైతులు. మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదలాతో మండల కేంద్రంలో వీధి వీదికి ర్యాలీ నిర్వహించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులకు అటవీ లోని వన్యాప్రానులకు తీవ్ర నష్టం అంటూ నినాదాలు చేస్తున్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ నుండి ప్రజలను కాపాడాలని భవిష్యత్తు తరాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మానం పేరుతో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు .

# రజనీ ఫ్రస్టేషన్ పీక్స్...





గుంటూరు, ఫిబ్రవరి 13,మాజీ మంత్రి విడదల రజినీ విపరీతమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. జగన్ కేబినెట్‌లో మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ పరుష పదజాలం వాడని ఆమె ఇటీవల సవాళ్లు విసురుతూ.. తన రాజకీయ గురువు ప్రత్తిపాటి పుల్లారావుని టార్గెట్ చేస్తుండటం అభద్రతాభావంతోనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వైసీపీ హయాంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ఓటమి తర్వాత పార్టీ మారడానికి ప్రయత్నించారన్న ప్రచారం జరిగింది. అయితే అది సాధ్యపడక పోవడంతో ఇప్పుడు కేసుల భయంతో సవాళ్ల పర్వానికి తెర లేపుతున్నారంటున్నారు. అసలు ఆమెలోని కొత్త కోణంపై జరుగుతున్న చర్చేంటి.తనపై కేసు నమోదు అవ్వగానే మాజీ మంత్రి విడదల రజినీ వాయిస్ సడన్‌గా మారిపోయింది. మునుపెన్నడూ లేని విధంగా తెగ ఆవేశపడిపోతున్నారామె.. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టీడీపీ టికెట్ ఆశించిన ఆమె.. అది దక్కక పోవడంతో వైసీపీ బాట పట్టారు. అప్పటికే చిలకలూరిపేటలో టీడీపీ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పుతున్నారు. రజినీని టీడీపీలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఆయనే.. అలాంటి రాజకీయ గురువుపై తిరుగుబాటు చేసిన రజినీ వైసీపీ నుంచి పోటీ చేసి ప్రత్తిపాటి పుల్లారావు లాంటి దిగ్గజాన్ని ఓడించడం అప్పట్లో పెద్ద సంచలనం రేపింది..మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రజినీకి మంత్రివర్గ విస్తరణలో జగన్ కేబినెట్ బెర్త్ ఇచ్చారు. మంత్రిగా పని చేసినప్పుడు కూడా రజినీ ఏనాడు ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకు పడలేదు. అయితే ఆమె తన పీఏ, కుటుంబ సభ్యులతో కలిసి అవినీతికి పాల్పడి పెద్దఎత్తున కూడపెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వివిధ ఆరోపణలకు సంబంధించి ఆమె నగదు తిరిగి చెల్లించి సెటిల్‌మెంట్లు చేసుకున్నారంట. ఆ క్రమంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో రజినిపై.. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. టీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019 లో సీఐగా ఉన్న సూర్యనారాయణతో పాటు, రజిని పీఏలు నాగఫణీంద్ర, రామకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు.తనపై కేసుల నమోదు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారణమని భావిస్తున్న రజినీ.. ఓ రేంజ్‌లో చెలరేగి పోయారు. టైమ్ వచ్చినప్పుడు అందరి లెక్కలూ తేలుస్తానని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను? చిలకలూరిపేట వదలి వెళ్లానని.. అంతే తప్ప.. నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తే లేదన్నారు మాజీమంత్రి. 30 ఏళ్ల పాటు తాను అక్కడే ఉంటానంటూ ఘాటుగానే స్పందించారు. అందరికీ ఫ్యామిలీలు ఉన్నాయనే విషయాన్ని పుల్లారావు గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు రజినీ. రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయినా.. వారిని వదలనంటూ వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిపై ప్రత్తిపాటి కూడా ధీటుగానే స్పందించారరజినీ ఆ స్థాయిలో సవాలు విసరడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. మునుపెన్నడూ లేని విధంగా రజినీ అలా చెలరేగిపోవడంపై వైసీపీ నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారంట.. గత ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం కాకుండా.. రజినీని గుంటూరు నుంచిపోటీ చేయించారు జగన్. అభ్యర్థుల అందరిపైనా సర్వేలు చేయించిన వైసీపీ అధినేత.. రాష్ట్రవ్యాప్తంగా పలువురి స్థానాలను మార్చేశారు. రజినీ చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యమని సర్వేల్లో తేలడంతో ఆమెను గంటూరు వెస్ట్‌కి మార్చినా ఆమె గట్టెక్క లకపోయారు.రజిని మంత్రిగా ఉన్న టైమ్‌లో మైనింగ్, ఇసుక తరలింపులో దందాలు నడిచారన్న ఆరోపణలున్నాయ. తన పీఏల సాయంతో క్రషర్ యాజమానులను బెదిరించారని.. పెట్రోలు బంకులను కూడా ఆమె లాక్కున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. దాంతో పాటు నాడు తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టించారని.. తద్వారా ఎంతోమంది కార్యకర్తలు కూడా ఇబ్బంది పడ్డారని.. టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలామందిపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రజినీపైనా కేసు పెట్టడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారనే టాక్ నడుస్తోంది.30ఏళ్లు చిలకలూరిపేటలోనే రాజకీయం చేస్తానని.. ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా వదిలేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. రజినీ ఆ స్థాయిలో ఫైర్ అవ్వడానికి భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారడమే కారణమంటున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం సైలెంట్‌గా ఉన్న విడదల రజినీ.. రాజకీయ అండ కోసం జనసేనలో చేరడానికి ప్రయత్నించారంట. ప్రస్తుతం జనసేనలో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా జనసేనలోకి వెళ్లడానికి ట్రై చేశారన్న ప్రచారం జరిగింది అయితే ఆమెపై ఉన్న అవినీతి ఆరోపణలతో జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదంట.. కూటమి పార్టీల్లో చేరే అవకాశం ఎలాగూ లేక పోవడంతో.. ఆమె వైసీపీలోనే భవిష్యత్తు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రజినీ కోరికను మన్నించి జగన్ ఆమెను తిరిగి చిలకలూరిపేట ఇన్చార్జ్‌గా ప్రయటించడంతో.. ఆమె అక్కడ తన పునాదులు బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. తనపై కేసు నమోదవ్వడంతో ఉలిక్కిపడిన ఆమె.. తనలోని మరో కోణం చూపిస్తున్నారు. తన రాజకీయ గురువు ప్రత్తిపాటిపై రజినీ ఆ స్థాయిలో ధ్వజమెత్తడం ఇదే తొలిసారి.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆమె ఎవరినీ దూషించడం కాని, సవాళ్లు విసరడం కాని చేసిన దాఖలాలు లేవు.. వైసీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినా ఆమె ప్రత్తిపాటి పుల్లారావుపై గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో వార్నింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఆమె బరస్ట్ అవ్వడానికి కేసుల భయమే కారణమంటున్నారు. మరి చూడాలి మున్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో?

## టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 13,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ముఖ్యంగా టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనుమతులు శరవేగంగా రావడానికి అవసరమైన ప్రతిపాదనలకు ఓకే చెప్పనుంది. దీంతో ఏపీలోని పలు టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. ఆంధ్రప్రదేశ్ స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయనున్న నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మరో వారం, పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు అరవై శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారుఇవన్నీ పూర్తయితే పర్యాటక రంగం పూర్తిగా అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి కూడా అదనంగా ఆదాయం రానుంది. గత ప్రభుత్వం లెక్కకు మించిన అప్పులు చేయడంతో దానిని పూడ్చుకునేందుకు ప్రతి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అందులో ఏపీలో టూరిజానికి ప్రత్యేకత ఉంది. దేవాలయాలతో పాటు విశాలమైన సముద్ర తీర ప్రాంతం కూడా ఉండటం, బీచ్ లతో పాటు కోనసీమ అందాలు వంటి వాటితో పాటు అరకు వంటి వాటిని హైలెట్ చేయగలిగితే ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశముంది. ఏపీకి టూరిజం నుంచి అత్యధిక ఆదాయం రాబట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయడంలో భాగంగా ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిశీలిస్తుంది. వాటిని గ్రౌండ్ చేయడానికి సిద్ధమవుతుంది. అక్కడ పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు రవాణా, వసతి వంటి సౌకర్యాలపై దృష్టి పెట్టింది.

## చంద్రబాబు ఫోన్ లిఫ్ట్ చేయని జనసేనాని

విజయవాడ, ఫిబ్రవరి 13, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ కు కూడా దూరంగా ఉన్నారు. కనీసం ముఖ్యమంత్రికి సమాచారం ఇవ్వకుండా పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం దక్షిణ భారత దేశంలోని తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు మూడు రోజుల పర్యటనకు వెళ్లడమూ రాజకీయంగా చర్చనీయాంశమైంది. అయితే పవన్ కల్యాణ్ గత కొద్ది రోజుల నుంచి ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అధికారిక కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొనడం లేదు. అయితే ఆయనకు జ్వరంతో పాటు తీవ్రమైన నడుంనొప్పి ఉందని, వైద్యుల సూచనల మేరకు ఆయన హైదరాబాద్ లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.స్పాండిలైటిస్ తో బాధపడుతూ, జ్వరం బారిన పడిన పవన్ కల్యాణ్ కొద్దిగా తేరుకున్న వెంటనే సనాతన ధర్మయాత్ర పేరిట దేవాలయాల సందర్శనకు వెళ్లారంటే ఎవరూ నమ్మడం లేదు. ఈ నెల 6వ తేదీన పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశానికి హాజరు కాలేదు. అలాగే నిన్న కార్యదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశాలకు కూడా దూరంగానే ఉన్నారు. తన శాఖలకు సంబంధించిన విషయాలను కూడా గత కొద్ది రోజుల నుంచి పట్టించుకోవడం లేదు. వాటిన్నింటినీ పక్కన పెడితే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసినప్పుడు ఆయన లిఫ్ట్ చేయకపోవడం కూడా రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. ఇది కేవలం నలత వల్ల ఫోన్ లిఫ్ట్ చేయలేదా? లేక కలత చెందారా? అన్నది జనసైనికుల్లోనూ చర్చనీయాంశమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్ తో మాట్లాడేందుకు నాదెండ్ల మనోహర్ చేత ప్రయత్నించినప్పటికీ అది కూడా సాధ్యపడలేదు. నాదెండ్ల మనోహర్ ఫోన్ కు కూడా ఆయన స్పందించలేదు. ఏదో తేడా కొట్టినట్లుందని, ఏపీ రాజకీయాల్లో ఏదో కాలిన కమురు వాసన వస్తుందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. మూడు రోజుల పాటు ఏకబిగిన తమిళనాడు, కేరళలో పర్యటించడం అంటే మామూలు విషయం కాదు. అన్ని దేవాలయాలకు వెళ్లాలంటే కేవలం విమానాల నుంచి మాత్రమే కాకుండా కొన్ని కిలోమీటర్లు రహదారిపైన కూడా పర్యటించాల్సి ఉంది. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, ఆనంద్ సాయిలు మాత్రమే ఉన్నారు. మరొక వైపు కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి పవన్ కల్యాణ్ ప్రధాన కారణం. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కు మంచి ప్రయారిటీ ఇస్తున్నారు. అయితే కొన్ని విషయాల్లో పవన్ కు చికాకు తెప్పిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. షాడో సీఎంలుగా తయారయి కొన్ని ఫైళ్లను కొందరు నడిపించడాన్ని పవన్ కల్యాణ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇతర శాఖల మంత్రుల విషయంలో జోక్యం చేసుకోవడమే కాకుండా అధికారులు కూడా కొందరి మాటే వినడం, జనసేన నేతలను పట్టించుకోకపోవడం కూడా ఆయన కలత చెందడానికి కారణంగా తెలుస్తుంది. అందువల్లనే ఆయన జర్క్ ఇవ్వడానకే పవన్ కల్యాణ్ ఈ రకమైన వైఖరిని అవలంబిస్తున్నారా? లేక నిజంగానే సనాతన ధర్మయాత్రలో ఉన్నప్పుడు ఎవరితో మాట్లాడుకూడదని భావించారా? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తం మీద ఏపీ కూటమి ప్రభుత్వంలో ఏదో జరుగుతుందన్న వార్తలు మాత్రం జోరుగా వస్తున్నాయి.



## బెజవాడ మెట్రో అడుగులు

విజయవాడ, ఫిబ్రవరి 13,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టుపై మరో ముందడుగు పడింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. గతంలో మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి భూమిని సేకరించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినా అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్అధికారులు మరోసారి భూసేకరణ పనులు ప్రారంభించారు. ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో దాదాపు 90 ఎకరాల భూమి అవసరమని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంబందించి ప్రతిపాదనలను అధికారులు తాజాగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. తొలి దశలో భాగంగా గన్నవరం నుంచి పీఎన్ బీఎస్, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు.మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమనే ప్రతిపాదనలను మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేశారు. ప్రాజెక్టులో భాగంగా అధికారులు రెండు కారిడార్లలో 34 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. గతంలో కూడా భూసేకరణకు నోటిఫికేషన్ రిలీజ్ చేసి టెండర్లు పిలిచారు. అయితే, కొన్ని కారణాల వల్ల ప్రక్రియ ముందుగు వెళ్లలేదు. అందుకే అప్పుడు భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి అధికారులు భూసేకరణ ప్రక్రియ మొదలుపెట్టారు. రెండు జిల్లాల పరిధిలో మొత్తం 90 ఎకరాల భూమి అవసరం కాగా.. విజయవాడలో 30 ఎకరాలు, మిగిలిన భూమిని కృష్ణా జిల్లా నుంచి సేకరించనున్నారు. నిడమనూర్ లో కోచ్ డిపో ఏర్పాటుకు తొలి ప్రణాళికను కేసరపల్లికి మార్చారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్-1 గన్నవరం, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు అవసరమైన భూమికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాఅల కలెక్టర్లు, మెట్రో రైలు అధికారులతో త్వరలోనే సమిక్ష సమావేశం నిర్వహించనున్నారు.ప్రాజెక్టులో భాగంగా మొదటి కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద ప్రారంభమై విజయవాడ రైల్వే స్టేషన్ ను కలుపుతూ ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు వద్ద నేషనల్ హైవేకి చేరుకుని.. గన్నవరం వరకే కొనసాగనుంది. 12.5 కిలో మీటర్లు ఉండే రెండో కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద స్టార్ట్ అయ్యి బందరు రోడ్డు, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, కన్నూర్, పోరంకి మీదుగా విక్టోరియా మ్యూజియం, ఇందిరా గాంధీ స్టేడియం, కృష్ణానగర్, తదితర ముఖ్యమైన ప్రదేశాలను కవర్ చేస్తూ పెనమలూరు వరకు కొనసాగనుంది.ముందు ప్రభుత్వం నాలుగు కారిడార్ లు నిర్మించాలని లక్ష్యం పెట్టుకున్నా.. ప్రస్తుతం రెండు కారిడార్ల పైనే దృష్టి పెట్టింది. విజయవాడలోని పీఎన్ బీఎస్ లో రెండు కారిడార్లు అనుసంధానం అయ్యేలా చేసేందుకు సిద్ధం చేసిన ప్రతిపాదనల ప్రకారం అధికారులు భూసేకరణ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

## ఎమ్మెల్యేలు, ఎంపీలతో పవన్ సమావేశం...

విజయవాడ, ఫిబ్రవరి 13, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇరవై మూడో తేదీన పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. ఇరవై నాలుగో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాన్ని పవన్ సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ఎమ్మెల్యేల సమావేశం కూడా జరిగే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్.. అనారోగ్యంతో ఇటీవలి కాలంలో అధికార కార్యక్రమాల్లో లేరు. ఆయన నాలుగు రోజుల పాటు పుణ్యక్షేత్రాల పర్యటనకు కేరళ, తమిళనాడు వెళ్లారు. అక్కడి పర్యటన పూర్తయిన తర్వాత స్పాండిలైటిస్ కు కేరళ వైద్యం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఆయన అక్కడి వైద్యం గురించి ఆరా తీశారు. ఇటీవలి కాలంలో పవన్ కల్యాణ్ పంథా కాస్త భిన్నంగా మారుతోందని జనసేన వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున చేరేందుకు నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.కానీ కూటమిలో ఏకాభిప్రాయం రావడం లేదు. వైసీపీని బలహీనం చేసేందుకు నేతల్ని చేర్చుకున్నా.. వారిలో చాలా మంది కేసుల భయంతో వస్తారని.. కేసుల మాఫీ కోసం వస్తారన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ల క్యాడర్ కూడా వైసీపీ హయాంలో హంగామా చేసిన వారిని చేర్చుకోవద్దని సోషల్ మీడియాలో బహిరంగంగా చెబుతున్నారు. చేరికల అంశంపైనా ఎమ్మెల్యేలు , ఎంపీలతో పవన్ మాట్లాడే అవకాశం ఉంది. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర కూడా అధికార పక్షమే పోషించాల్సి ఉంది. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్షంగా వ్యవహరిస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తే విషయంలో మాత్రం ఏమరుపాటుగా ఉండాల్సిన అవసరం లేదన్న సంకేతాలను పవన్ ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అసెంబ్లీకి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం లేదు. అయినప్పటికీ సభను మూడు వారాలకుపైగా నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకుజగన్తో పాటు ఎమ్మెల్యేలు రాకపోతే.. కనీసం లీవ్ లెటర్ పంపక పోతే అనర్హతా వేటు వేసే అంశాన్ని స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ పరిశీలించే అవకాశం ఉంది. దీనిపై పార్టీ స్టాండ్ కూడా పవన్ అడిగి తెలుసుకునే అవకాశం ఉంది.ఎమ్మెల్యేల పనితీరుపైనా పవన్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకునే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, నిధుల సమస్యలు, కూటమి పార్టీలతో సమన్వయం వంటి అంశాలపై విపులంగా పార్టీ నేతలతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక నిర్ణయాలను ప్రకటించే అవకాశం ఉంది.

## మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్...

### జీసీసీ పాలసీ 4.0 కోసం కసరత్తు

కాకినాడ, ఫిబ్రవరి 13, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రం హోమ్ జాబ్‌ను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా మహిళలకు ఇంటి నుంచి పని చేయడం సౌలభ్యంగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంట్లో నుంచి పని చేయడం వల్ల శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశం ఉంటుందని ట్విట్టర్ వేదికగా సీఎం వ్యాఖ్యానించారు.రాష్ట్రంలోని మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ సైన్స్ లో మహిళలు, బాలికల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రోజురోజుకీ అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఇంటి నుండి పని చేసే సంస్కృతి పెరిగిందన్నారు. సైన్స్ రంగంలో విజయం సాధిస్తున్న మహిళలను సీఎం ప్రశంసించారు. ప్రభుత్వం ఇంటి నుంచి పని చేయడాన్ని పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ లాంటి రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు అందించడానికి ఏపీ సర్కార్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కరోనా మహమ్మారి అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రాముఖ్యత అందిరకీ తెలిసిందని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన అవకాశాలు సృష్టించడానికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.వర్క కల్చర్‌లోకి మహిళలను భారీగా తీసుకొచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో భారీ ఎత్తున వర్క్‌ఫ్ర హోమ్ కల్చర్ డెవలప్ చేయడానికి చర్యలు చేపట్టబోతున్నట్టు పేర్కొన్నారు. కరోనా తర్వాత పని విధానంలో చాలా మార్పు వచ్చిందని అన్నారు. పనితనాన్ని సులభంగా తెలియజేసేందుకు అవసరైన సాంకేతికత కూడా అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. వర్క్ ఫ్రమ్‌హోంకు ప్రాధాన్యత కూడా పెరిగిందని వెల్లడించారు. రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్‌లు వంటి భావనలు విస్తృతమవుతున్నాయని తెలిపారు. అవి వ్యాపారాలను, ఉద్యోగాలను సులభతరం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళల సౌలభ్యం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి పెద్ద ఎత్తున్న తమ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రిమోట్ వర్కింగ్, కో- వర్కింగ్ స్పేస్, ఎక్కడి నుంచి అయినా వర్క్ చేసుకునే సౌలభ్యం ఉంటుందని అన్నారు. ఇవి కంపెనీలకు, ఉద్యోగులకు, వ్యాపార వేత్తలకు మంచి ఫలితాలు అందజేస్తాయని ఆయన తెలిపారు. మెరుగైన పని చేయడంతో పాటు వర్క్ లో మంచి ఔట్ పుట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.. కాబట్టి వర్క్ ఫ్ర హోమ్ ఉద్యోగాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యం అత్యవసర సర్వీసులైన రెవెన్యూ పోలీసు, హాస్పిటల్, టీచర్లు విభాగాలు తప్పించి మిగిలిన విభాగాల్లో ఆఫీసుకు వచ్చే అవసరం ఉండదు. ఉద్యోగాలకు ఇంటి నుంచే పనికల్పించే యోచనలో ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసినట్టుతెలుస్తోంది.మహిళలు ఆఫీస్ లో ఉద్యోగం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో అలసిపోతున్నారు. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేయడానికి వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ కరెక్ట్ గా ఉంటుందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళ ఉద్యోగుల పాలిట ఇది అర్థవంతమైన మార్పుకు ఇది శ్రీకారం చుట్టబోతుందని సీఎం తెలిపారు. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ఒక గేమ్ ఛేంజింగ్ పాలసీ అని చెప్పారు. ఏపీలో పత్రి నగరం, పట్టణం, మండలంలో సాఫ్ట్ వేర్ ఆఫీసులు పెట్టడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగం చేయడం ల్ల మహిళలకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# రెండు వారాలు చక్కెర తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!



చక్కెర మన జీవితంలో ఒక భాగమైంది. దీనిని తీసుకోవడం అనేది మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా స్వీట్స్ అంటే ఇష్టం ఉండని వారు ఉండరు. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. సంతోషంగా ఉల్లాసంగా ఉండటానికి సహాయపడుతుంది. కానీ చక్కెరను ఎక్కువగా తీసుకుంటే అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. దంతాలు పుచ్చిపోవడం, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. గుండె జబ్బులతో పాటు క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం పొంచి ఉంది. కనుక దీనిని వీలైనంతవరకు తక్కువ మోతాదులో తీసుకోవడం ఉత్తమం. చక్కెరను పూర్తిగా రెండు వారాల పాటు తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. చక్కెర తీసుకోవడం నిలిపివేస్తే: చక్కెరను నిలిపివేసినప్పుడు, మీ శరీరం ప్రతిస్పందించడం ప్రారంభిస్తుంది. మీరు అలసట, తలనొప్పి లేదా చిరాకు వంటి లక్షణాలను అనుభవించవచ్చు. చక్కెర కోసం మీ శరీరం ఆరాటపడుతుంది. ఈ లక్షణాలు సాధారణంగా కొన్ని రోజుల్లో తగ్గిపోతాయి. మొదటివారంలో చక్కెరను తొలగించడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. మీరు బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. చక్కెరలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. చక్కెరను తగ్గించడం వల్ల మీరు కేలరీలను తగ్గించుకోవచ్చు. మీ చర్మం మెరుగుపడుతుంది. చక్కెర వాపును కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? రెండు వారాల తరువాత: చక్కెర కోసం కోరికలు తగ్గుతాయి. ఇది చక్కెరను నివారించడం సులభం అవుతుంది. మానసిక స్థితిలో మెరుగుదల కన్పిస్తుంది. చక్కెర మానసిక కల్లోలం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర పేగులో చెడు బ్యాక్టీరియాను పెంచుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!" చక్కెరను తగ్గించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర అధిక రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చక్కెర ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది. కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చక్కెర క్యాన్సర్ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలకు బదులుగా సహజమైన ఆహారాలను ఎంచుకోవడం మంచింది.. చక్కెర పానీయాలకు బదులుగా నీరు లేదా టీ త్రాగండి. స్వీట్లు , డెజర్ట్‌లను పరిమితం చేయండి. చక్కెరను తగ్గించడం వల్ల మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మార్పులను మీ జీవితంలో చేర్చడం ద్వారా మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు మరియు ఎక్కువ కాలం జీవించవచ్చు.

# బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!

ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరం కోరుకుంటాం. ఇక ప్రస్తుతం సమాజంలో ఆరోగ్యం నిజంగానే మహాభాగ్యంగా మారిపోయింది. ప్రతి ఇంట్లోనూ అనారోగ్యంతో బాధపడుతున్నవాళ్ళు ఎక్కువైపోయారు. ముఖ్యంగా ఊబకాయం సమస్య మనుషులను రోగాలపాలు చేస్తుంది. విపరీతంగా బరువు పెరిగి, ఫలితంగా అనేక రోగాలు వస్తున్న పరిస్థితి ఉంది. అయితే అటువంటివారు బరువు తగ్గాలంటే ఉదయాన్నే ఏం చేయాలి? ఏ పనులతో మనం బరువు తగ్గడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. బరువు తగ్గాలంటే ఇవి చెయ్యండి ఇక బరువు తగ్గాలనుకుంటున్న వారు ఉదయం చేసే దినచర్య బరువు తగ్గడానికి ఒక గొప్ప మార్గంగా చెప్పవచ్చు. ఎవరైతే బరువు తగ్గాలని గట్టి ప్రయత్నం చేస్తారో అటువంటి వారు ముఖ్యంగా తెల్లవారుజామున 5 పనులు చేయాలి. ఈ ఐదు పనులను క్రమ పద్ధతిలో ప్రతిరోజు చేస్తే ఖచ్చితంగా బరువు తగ్గడానికి ఇది దోహదం చేస్తుంది. ప్రతి ఒక్కరూ సమయానికి నిద్రలేవాలి. బరువు తగ్గాలనుకునేవారు నిర్దిష్ట నిద్ర సమయాన్ని కేటాయించుకోవాలి. మార్చిలో శుక్రుడి అరుదైన కదలికలు.. ఈ రాశులు మట్టి పట్టుకున్నా వజ్రం అవుతుంది ఉదయం నిద్ర లేచాక ఇవి చెయ్యండి సూర్యోదయం కాకముందే నిద్రలేచి ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలి. ప్రతిరోజు ఒకే సమయంలో నిద్ర లేవడం బరువు నిర్వహణకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఇక బరువు తగ్గాలి అనుకునేవారు ఉదయం నిద్ర లేచిన తర్వాత గోరువెచ్చని నీటిని తాగాలి. ఉదయాన్నే గోరువెచ్చని నీళ్లను తాగడం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. జీవక్రియలు వేగవంతంగా మారి అవి శరీరాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఉదయం ఈ పనులతో బరువుకు చెక్ బరువు తగ్గాలి అని భావించేవారు ఉదయం అల్పాహారాన్ని అస్సలు మర్చిపోకూడదు. ఆరోగ్యవంతమైన అల్పాహారాన్ని తీసుకోవాలి ఇక అల్పాహారాన్ని కూడా మితంగా తీసుకోవాలి. ఎక్కువ ఫైబర్ ఉన్న ఆహారాన్ని అల్పాహారంగా చేసుకుంటే మంచిది. బరువు తగ్గాలని భావించేవారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఉదయం దినచర్యలో వ్యాయామాన్ని ఒక భాగం చేసుకోవాలి. జాగింగ్, యోగ, బ్రిస్క్ వాకింగ్ వంటివి చెయ్యాలి. ఉదయాన్నే వ్యాయామం చేయడం బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇవి చెయ్యండి.. ఈజీగా బరువు తగ్గుతారు అంతేకాదు ప్రశాంతతను అలవాటు చేసుకోవడానికి మెడిటేషన్ చేయాలి. బరువు తగ్గడంలో మెడిటేషన్ కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. చాలామంది ఒత్తిడితో బరువు పెరుగుతారు. అందుకే ఒత్తిడిని తగ్గించి బరువును నియంత్రించడానికి మానసికంగా ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా అవసరం. ధ్యానం ఒత్తిడి స్థాయిలను తగ్గించి హార్మోన్లను సమతుల్యం చేయడానికి దోహదం చేస్తుంది. ప్రతిరోజు ఉదయం ఎవరైతే ఈ పనులు నిర్దిష్ట సమయంలో చేస్తారో వారు కచ్చితంగా బరువు తగ్గుతారు.




# నల్ల రంగు టమోటా తింటున్నారా..? అయితే జరిగేది ఇదే..!

టమోటాలు సాధారణంగా ఎరుపు రంగులోనే అందరూ చూసి ఉంటారు. కానీ నల్ల టమోటాలు కూడా ఉంటాయానేది అతి తక్కువ మందికి తెలుసు. అయితే ఎరుపు రంగు టమోటాలు కన్నా నల్ల రంగు టామోటాల్లోనే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. మరి నల్ల రంగు టమోటాల్లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలను ఏంటో తెలుసుకుందాం.నల్ల టమోటాలు కూడా తియ్యగా, పుల్లగా మరియు జ్యుసిగా ఉంటాయి, నల్ల టమోటాలు సాధారణంగా ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉంటాయి, దాదాపు నల్లగా కనిపిస్తాయి. నల్ల టమోటాలు సాధారణంగా తీపి మరియు పుల్లని రుచిని కలిగి ఉంటాయి. వాటిలో కొద్దిగా పొగ రుచి కూడా ఉంటుంది.నల్ల టమోటాలు విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి, మరియు వాటిలో లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా అధికంగా ఉంటుంది. నల్ల టమోటాలను సలాడ్లు, సాస్‌లు మరియు ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. వాటిని కాల్చి లేదా



వేయించి కూడా తినవచ్చు.నల్ల టమోటాలు ఆరోగ్యానికి చాలా మంచివి. వాటిలో విటమిన్ సి, పొటాషియం మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా అధికంగా ఉంటుంది, ఇది క్యాన్సర్ మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? నల్ల టమోటాల యొక్క కొన్ని ప్రయోజనాలు: నల్ల టమోటాలలో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం మరియు ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.నల్ల టమోటాలలో ఆంథోసియానిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.నల్ల టమోటాలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. నల్ల టమోటాలు సాధారణ టమోటాల కంటే కొంచెం తీపిగా మరియు రుచిగా ఉంటాయి. నల్ల టమోటాలను ఎలా ఉపయోగించాలి: నల్ల టమోటాలను సలాడ్లలో ఉపయోగించడం వల్ల వాటి రుచి మరియు పోషక విలువ పెరుగుతుంది.నల్ల టమోటాలను కూరలు, సాస్‌లు మరియు సూప్‌లలో ఉపయోగించవచ్చు.నల్ల టమోటాలను చిన్న ముక్కలుగా చేసి స్నాక్స్‌గా తినవచ్చు. నల్ల టమోటాలు ఆరోగ్యానికి చాలా మంచివి మరియు వాటిని వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. మీరు వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.


# ఈ లక్షణాలు ఉంటే ఫ్యాటీ లివర్ ఉన్నట్టే ... జాగ్రత్త!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కచ్చితంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అనారోగ్యకరమైన జీవనశైలి, ఊబకాయం మనలో ఫ్యాటీ లివర్ సమస్యను పెంచుతుంది. కాలేయంపై కొవ్వు అధికంగా పేరుకుపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ప్రస్తుతం సమాజంలో చాలామంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అసలు ఈ ఫ్యాటీ లివర్ సమస్య ఎలా వస్తుంది దీని లక్షణాలు ఏమిటి అనేది తెలుసుకుందాం. ఈ కారణాలతో ఫ్యాటీలివర్ సమస్య సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడంతో, అధిక బరువు, అధిక ఆల్కహాల్ తీసుకోవడం, డయాబెటిస్ మెల్లిటస్, ఇన్సులిన్ నిరోధకత, రక్తంలో అధిక స్థాయి కొవ్వులు, మెటబాలిక్ సిండ్రోమ్ కారణంగా ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్య వచ్చిన వారికి కొన్ని లక్షణాలు కచ్చితంగా కనిపిస్తాయి. థియేటర్‌లో ఎక్కువ రోజులు ఆడి ప్రపంచ రికార్డు నెలకొల్పిన తెలుగు సినిమా ఈ లక్షణాలతో ఫ్యాటీ లివర్ సమస్య ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారి కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. రక్తంలో బిలురూబిన్ పెరిగి చర్మం మరియు కళ్ళు పసుపు రంగులో కనిపించడం ప్రారంభమవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. చర్మంపై దురద సమస్య కనిపిస్తుంది. విపరీతంగా బరువు పెరుగుతారు. ఫ్యాటీ లివర్ వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. అధిక బరువుతో పాటు ఈ లక్షణాలు దీనివల్ల బరువు పెరిగే సమస్య ఎక్కువవుతుంది. దీని కారణంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి నిద్రలేమి ఒక సహజ లక్షణంగా ఉంటుంది. ప్రతిరోజు రాత్రి సరిగా నిద్ర పోలేక వారు ఇబ్బంది పడతారు. రోజంతా అలసటగాను, బద్ధకంగానూ ఉంటారు. నోటీసులు 5 ప్రారంభ దశలో జీవనశైలిలో కొన్ని మార్పులతో ఫ్యాటీ లివర్ కు చెక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి పీరియడ్స్ క్రమ రహితంగా ఉంటాయి. నెలసరి సరిగ్గా రాక మహిళలు ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఎవరికైతే ఈ లక్షణాలు ఉంటాయో వారు ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడు తున్నట్లుగా గుర్తించాలి. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి. ఫ్యాటీ లివర్ ప్రారంభ దశలో ఉన్నట్లయితే, వారి లిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఫ్యాటీ లివర్ వ్యాధిని నివారించవచ్చు లేదా తగ్గించవచ్చు.

# లొట్టలేసుకుని ఆల్చిప్పలు తింటున్నారా? అసలు విషయం తెలిస్తే మాత్రం ఆగలేరు!

సీ ఫుడ్స్ అనగానే మనకు వెంటనే గుర్తుకు వచ్చేవి చేపలు, రోయ్యలు, పీతలు, ఎండ్రకాయలు. కానీ విదేశాల్లో మాత్రం ఎక్కువగా ఆల్చిప్పలను తినడం ఫ్యాషన్. వీటిని సూప్ రూపంలో కూడా తీసుకుంటారు. జపాన్, అమెరికా దేశాల్లో ఎక్కువగా తింటుంటారు. అయితే మనదేశంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఆల్చిప్పలను తెగ తింటున్నారు. వీటిని తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యానికి చాలా మంచిది. ఆల్చిప్పల యొక్క ప్రయోజనాలు ఆల్చిప్పలు అనేక రకాల పోషక పదార్థాలకు మంచి మూలం. ఇందులో ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బి12, జింక్ మరియు ఐరన్ వంటివి ఉన్నాయి. దీనిలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది, ఇది కండరాల నిర్మాణం , మరమ్మత్తుకు అవసరం. ఈ ఆల్చిప్పలలో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యానికి, మెదడు పనితీరుకు మంచివి. దీనిలో ఉండే విటమిన్ బి12 నాడీ వ్యవస్థకు , ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. వీటిని తీసుకోవడ వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంపొందిస్తుంది. గాయాలు మానడానికి తోడ్పడుతుంది. దీనిలోని ఐరన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. ంశ్రీబనీ ఖీవజీట విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే ఆల్చిప్పలు యొక్క నష్టాలు కొన్ని రకాల ఆల్చిప్పలలో పక్షవాతపు షెల్ఫిష్ పాయిజనింగమరియు డయాస్ఫోర్రిక్ షెల్ఫిష్ పాయిజనింగ్ వంటి టాక్సిన్స్ ఉండవచ్చు. ఈ టాక్సిన్స్ వికారం, వాంతులు, విరేచనాలు మరియు నరాల సమస్యలకు కారణమవుతాయి. కొన్ని రకాల టాక్సిన్స్ , బ్యాక్టీరియా ఉండవచ్చు, ఇవి ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. అలర్జీలు కూడా చాలా సాధారణం. ఈ టాక్సిన్స్ వికారం, వాంతులు, విరేచనాలు , నరాల సమస్యలకు కారణమవుతాయి. ఆల్చిప్పలలో సాల్మొనెల్లా ఇ. కోలై వంటి బ్యాక్టీరియా ఉండవచ్చు. ఈ బ్యాక్టీరియా ఆహార విషానికి కారణమవుతాయి. ఆల్చిప్పలు అంటే అలర్జీ ఉన్నవారికి దురద, దద్దుర్లు, వాపు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతాయి."మహిళలకు వైట్ డిశ్చార్జ్ ఎందుకు అవుతుంది? ఇది ప్రమాదమా ?" ఆల్చిప్పలను ఎలా తీసుకోవాలి ఆల్చిప్పలను తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం . తాజాగా ఉన్న ఆల్చిప్పలను మాత్రమే కొనండి. వీటిని బాగా ఉడికించడం వల్ల టాక్సిన్స్ , బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. అలర్జీ ఉన్నవారు ఆల్చిప్పలను తీసుకోకూడదు. ఆల్చిప్పలు రుచికరమైనది , పోషకమైనది, కానీ దానిని తీసుకోవడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కనుక వీటిని తీసుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. మీకు ఆల్చిప్పల గురించి ఏవైనా ప్రశ్నలు ఉంటే, మీ వైద్యుడిని సంప్రదించండి..




# 'అఖండ-2' బాక్సాఫీస్ టార్గెట్ ఎంత?




నటసింహ బాలకృష్ణ 'అఖండ' విజయంతో బాక్సాఫీస్ వద్ద అతడి కెరీర్ పరంగా సరికొత్త రికార్డు సృష్టించారు. ఆసినిమా ఏకంగా 150 కోట్ల వసూళ్లను సాధించింది. బాలయ్య కెరీర్లో ఇప్పటివరకూ ఇదే భారీ వసూళ్ల చిత్రం. 'అఖండ' తర్వాత రిలీజ్ అయిన 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' ,' డాకు మహారాజ్' భారీ విజయాలు సాధించినా బాక్సాఫీస్ లెక్కలు 140 కోట్ల లోపే ఉన్నాయి. 100-140 కోట్ల మధ్య లో ఆ సినిమా వసూళ్లు కనిపిస్తున్నాయి. అంటే ఇప్పటికీ 'అఖండ' మాత్రమే టాప్ లో ఉన్నట్లు గా చెప్పొచ్చు. ఇప్పుడు 'అఖండ'కు సీక్వెల్ గా' అఖండ2 శివతాండవం' బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రూపొం దుతున్న చిత్రమిది. ఇదే ఏడాది కుంభమేళా ఉత్సవం కూడా జరగడంతో? సినిమాకు మరింత కలిసొస్తుంది. మరి ఈసినిమా బాక్సాఫీస్ టార్గెట్ ఎంత అంటే? నాలుగేళ్ల క్రితం రిలీజ్ అయిన అఖండ 150 కోట్లు అంటే? బాలయ్య మార్కెట్ ఇప్పుడు రెట్టింపు అయినట్లే. వరుసగా బాలయ్య విజయాలు ఆయన మార్కెట్ ని పెంచాయి. అఖండ తర్వాత బాలయ్యకు వైఫల్యం లేదు. ఈ నేపథ్యంలో అఖండ బాక్సాఫీస్ టార్గెట్ 300 కోట్లపైనే ఫిక్స్ చేసి బరిలోకి దిగాల్సి ఉంటుంది. అయితే టార్గెట్ అన్నది పూర్తిగా సినిమా నిర్మాణ వ్యయాన్ని బట్టి ఉంటుంది. ఈసారి అఖండ -2 పాన్ ఇండియాలో ప్లాన్ చేస్తున్నారు. కాబట్టి బడ్జెట్ కూడా భారీగా నే ఉంటుంది. అఖండ చిత్రాన్ని 60 కోట్లలో నిర్మించారు. ఇప్పుడు అఖండ 2కి 120 కోట్లు వేసుకున్నా? వసూళ్ల పరంగా ఈ సినిమా 300 కోట్లు పక్కాగా రాబట్టాల్సిన చిత్రమిది. హిందుత్వం కాన్సెప్ట్ ని బేస్ చేసుకుని చేస్తోన్న చిత్రమిది. తెలుగుకంటే ఎక్కువ క్రేజ్ ఉత్తరాది రాష్ట్రాల్లో కనిపిస్తుంది. కుంభమేళాలో అఖండ పోస్టర్లు....బస్సులపై బ్యానర్లు చూస్తుంటే? అఖండ అక్కడ ఎంతగా ప్రభావితం చేసిందన్నది అద్దం పడుతుంది.



# తండేల్ బాక్సాఫీస్ జాతర.. 5 రోజుల లెక్క!

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ సినిమా అంచనాలను మించి భారీ కలెక్షన్స్ అందుకుంటోంది. చందు మొండేటి దర్శకత్వంలో బన్నీ వాసు నిర్మించిన ఈ సినిమా నిజజీవితంలోని సంఘటనల ఆధారంగా రూపొందడం విశేషం. అల్లు అరవింద్ సమర్పణలో వచ్చిన ఈ సినిమా నాగ చైతన్య కెరీర్‌లోనే హైయెస్ట్ బడ్జెట్ సినిమాగా నిలిచింది. విడుదలకు ముందే విడుదలైన పాటలు, ట్రైలర్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. బుజ్జి తల్లి, హైలెస్సా పాటలు ఇప్పటికే సెన్సేషన్ అయ్యాయి. వీటి ద్వారా సినిమా ఓవర్సీస్ మార్కెట్‌లోనూ బాగా కనెక్ట్ అయింది.చరణ్ గురించి కైఫ్ సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. నాగ చైతన్య కెరీర్‌లోనే బెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన సినిమాగా నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజే రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టింది. ఆడియన్స్‌తో పాటు సినీ విశ్లేషకులు కూడా సినిమాపై ప్రశంసలు కురిపించారు. నాగ చైతన్య నటన, సాయి పల్లవి పెర్ఫార్మెన్స్, చందు మొండేటి టేకింగ్, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఈ నాలుగు సినిమాను మరింతగా ఎలివేట్ చేశాయి. ఫ్యామిలీ, యూత్, మాస్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేలా సినిమా అన్ని కోణాల్లో హిట్ ఫార్ములాను ఫాలో అయింది. వసూళ్ల పరంగా చూస్తే తండేల్ కేవలం ఓపెనింగ్స్‌తోనే కాదు, నాలుగు రోజులుగా స్టడీగా గ్రోత్ కొనసాగిస్తూ భారీ కలెక్షన్లను సాధిస్తోంది. మొదటి రోజు 21.27 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా, రెండో రోజు 41.20 కోట్ల మార్క్‌ను అందుకుంది. ఇక మూడు రోజులకు గాను 62.37 కోట్లు క్రాస్ చేయడం విశేషం. వీకెండ్‌లో అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో నాలుగో రోజు 73.20 కోట్లు వరల్డ్‌వైడ్‌గా సాధించింది. తాజాగా ఐదో రోజు తండేల్ లెక్క 80.12 కోట్లకు చేరడం విశేషం. వీకెండ్ తర్వాత కూడా స్టడీగా వసూళ్లు నమోదవుతున్నాయి. వీక్‌డేస్‌లో సినిమా డౌన్ అవుతుందనే అనుకున్నారు కానీ, మంగళవారం కూడా భారీగా టిక్కెట్లు అమ్ముడుపోవడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లో వీక్‌డేస్ కూడా స్ట్రాంగ్‌గా ఉన్నాయి. ఇక ఓవర్సీస్‌లో సినిమా అద్భుతమైన ఫిగర్స్‌తో దూసుకుపోతోంది. ఐదో రోజు పూర్తయ్యేసరికి సినిమా టోటల్ కలెక్షన్లు 80.12 కోట్ల మార్క్‌ను అందుకోవడం విశేషం. ఈ స్పీడ్‌తో వెళ్లితే త్వరలోనే వంద కోట్ల క్లబ్




చేరడం ఖాయమనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఇప్పటికే నాగ చైతన్య కెరీర్‌లో హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచిన తండేల్, త్వరలో మరో కొత్త రికార్డ్ ను అందుకోవడం ఖాయం. తండేల్ 5 రోజుల లెక్క- కలెక్షన్స్ ఇలా పెరుగుతూ వచ్చాయి.. మొదటి రోజు ? 21.27రెండవ రోజు ? 41.20 మూడవ రోజు ? 62.37 నాలుగు రోజు? 73.20అఐదు రోజు ? 80.12 (టోటల్)

# వర్మ 'శారీ' సైకో.. ట్రైలర్ చూశారా?

ఇటీవల సినిమాల్లో వైవిధ్యం కోసం ప్రయత్నించే దర్శకులు చాలా మంది ఉన్నప్పటికీ, రామ్ గోపాల్ వర్మ మాత్రం ఎప్పటికీ ట్రెండ్‌కి ముందుగా ఉంటాడు. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ఆయన నుంచి వచ్చే ప్రతి సినిమా ఏదో ఒక కొత్త అంశాన్ని హైలెట్ చేస్తోంది. ఇప్పుడు ఆయన సమర్పణలో వస్తున్న చిత్రం శారీ కూడా అలాంటిదే. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా థ్రిల్లర్ జానర్‌కి చెందినదిగా రూపొందింది. , అది ఎలాంటి భయానక పరిణామాలకు దారితీస్తుందో చూపించే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. వర్మ ఈ సినిమాకు కథను అందించగా గిరి కృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. ఇక ట్రైలర్ విషయానికి వస్తే, శారీ ప్రధానంగా ఓ అమ్మాయి చీరలో కనిపించడాన్ని చూస్తున్న అబ్బాయి, ఆమెను వెంబడించడం, చివరకు ఆ క్రమంలో చోటు చేసుకునే భయంకర పరిణామాలను హైలెట్ చేస్తోంది.చరణ్ గురించి కైఫ్ ఇలాంటి కథని ఎంచుకోవడం రామ్ గోపాల్ వర్మ స్పెషాలిటీ. సోషల్ మీడియా కారణంగా యువత ఎలా ప్రభావితమవుతుందో చూపించే ప్రయత్నం చేశారు. ట్రైలర్ చూస్తే మొదట ఆరాధ్య దేవి పాత్ర మామూలుగానే కనిపించినా, ఆమె చుట్టూ అబ్బాయి తిరుగుతున్న తీరు కాస్త భయాన్ని రేకెత్తిస్తుంది. ట్రైలర్‌లో కథ ఎలా నడుస్తుందనే విషయాన్ని క్లియర్‌గా చూపించారు. ఫొటోగ్రాఫర్‌గా ఉన్న యువకుడు ఓ అమ్మాయిని చూసి ఆకర్షితుడవుతాడు. ఆమెను సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తాడు. అంతటితో ఆగకుండా ఆమె జీవితంలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తాడు. అయితే ఆ తర్వాత ఏమి జరుగుతుందనేది అసలు ట్విస్ట్. వర్మ తరచూ రియలిస్టిక్ కథలతో వస్తుంటాడు కానీ, ఈసారి కథానాయిక పాత్రను న్యాచురల్‌గా మలచి మరింత ఆసక్తిని పెంచాడు. ఇకపోతే ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో ఆరాధ్య దేవి, సత్య యదు నటించారు. మరికొందరు కీలక నటులుగా సహిల్ సంపియాల్, అప్పాజీ అంబరీష్, కల్పలత కూడా ఉన్నారు. టెక్నికల్‌గా చూస్తే, ఈ సినిమాకి ఆనంద్ సంగీతం అందించగా, శబరి సినిమాటోగ్రఫీ చేశారు. ఎడిటింగ్ బాధ్యతలను గిరి కృష్ణ కమల్, పెరంపల్లి రాజేష్ నిర్వర్తించారు. సినిమాను రామ్ గోపాల్ వర్మ సమర్పించగా, రవి శంకర్ వర్మ నిర్మించారు. సినిమా నిర్మాణానికి సంబంధించి ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, కథానాయికగా నటించిన ఆరాధ్య దేవిని రామ్ గోపాల్ వర్మ ఓ ఇన్‌స్టా రీల్ చూసి ఎంపిక చేశారని తెలుస్తోంది. కేరళకు చెందిన ఈ నటి, వర్మ సంస్థ అయిన ఖీఉఎ ఆఇఔ ద్వారా సెలెక్ట్ అయ్యారు. ట్రైలర్‌లో ఆమె పోషించిన పాత్రని చూస్తే, సినిమాలో ఆమె ప్రాధాన్యత ఏ స్థాయిలో ఉంటుందో అర్థమవుతుంది. ఈ సినిమా ఫిబ్రవరి 28న తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ట్రైలర్ అయితే ఖీఉఎ గత సినిమాలను గుర్తు చేస్తోంది. కానీ ఇటీవల కాలంలో ఆయనకు సరైన విజయాలు లేవు. మరి ఆడియెన్స్ ను శారీ సినిమా ఎంతవరకు ఎట్రాక్ట్ చేస్తుందో చూడాలి.




# నువ్వు గర్వించేలా చేశావు.. చరణ్ గురించి కైఫ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. మొన్నటి వరకు షూటింగ్‌లో పాల్గొన్న రామ్ చరణ్ చిన్న గ్యాప్ తీసుకుని ముంబయిలో జరుగుతున్న ఐఎస్‌పీఎల్ టీ10 క్రికెట్ లీగ్ సీజన్ 2లో పాల్గొంటున్నారు. ఈ లీగ్‌లో ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సహ ఓనర్‌గా రామ్ చరణ్ ఉన్నారు. అందుకే ఆ జట్టును ఉత్సాహ పరచడం కోసం రామ్ చరణ్ ముంబయిలో జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలను రామ్ చరణ్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన విషయం తెల్సిందే.రామ్ చరణ్‌తో కలిసి మాజీ టీం ఇండియా క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తీసుకున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎక్స్ ద్వారా కైఫ్ ఈ ఫోటోను పంచుకున్నారు. అంతే కాకుండా గ్లోబల్ స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్నా చాలా సింపుల్‌గా ఉంటారు, ఇతడితో నాటు నాటు అంటూ స్టెప్స్ వేయాలని అనిపిస్తుందని అన్నారు. గ్లోబల్ సూపర్ స్టార్ అయినా డౌట్ టు ఎర్త్ అంటూ రామ్ చరణ్‌ని కైఫ్ ప్రశంసించారు. నువ్వు ప్రతి ఒక్కరిని గర్వించేలా చేశావు అంటూ ట్వీట్ చేశారు. ఆర్ఆర్ఆర్ సినిమాలో నటించి ఆస్కార్ వేదిక వరకు వెళ్లడం ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారని కైఫ్ ఉద్దేశం అయ్యి ఉంటుంది. రామ్ చరణ్ మొన్న సంక్రాంతికి 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. కానీ అంతకు ముందు వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు చరణ్ కి గ్లోబల్ స్టార్ ఇమేజ్‌ని తెచ్చి పెట్టింది. అందుకే రామ్ చరణ్ ఏ వేదిక ఎక్కినా, ఎక్కడ ఉన్నా ఆర్ఆర్ఆర్ స్టార్ గా చూస్తున్నారు. అద్భుతమైన నటనతో మెప్పించారు అంటూ రామరాజు పాత్రను గురించి మాట్లాడేవారు చాలా మంది ఉన్నారు. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో వెయ్యి కోట్లకు మించి వసూళ్లు రాబట్టిన విషయం తెల్సిందే.ప్రస్తుతం చరణ్ కొత్త సినిమా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోంది. ఉప్పెన వంటి సూపర్ సెన్సేషనల్ మూవీ తర్వాత రామ్ చరణ్‌తో బుచ్చిబాబు రూపొందిస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా రామ్ చరణ్, జాన్వీ కపూర్‌ల మూవీ ఉంటుంది అంటూ బుచ్చిబాబు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. గేమ్ ఛేంజర్ నిరాశ మిగల్చడంతో వెంటనే రామ్ చరణ్ ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యారు. ఈ సినిమాలో రామ్ చరణ్‌కి జోడీగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు అయిన జాన్వీ కపూర్ టాలీవుడ్‌లో మరో విజయాన్ని ఈ సినిమాతో దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.



# మీరు చేసి చేసినా చూస్తూ ఊరుకోవాలా..?

### మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు మధ్య ముదురుతున్న వివాదం



అమరావతి,ఫిబ్రవరి13: దెందులూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. వట్లూరులోని ఓ ఫంక్షన్ హాల్లో వీరి మధ్య రాజుకున్న వివాదం నియోజకవర్గ స్థాయి దాటి రాష్ట్రస్థాయిలో పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టు పెను సంచలనం సృష్టిస్తోంది. కాగా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య ఘర్షణ వాతావరణం సైతం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ..కొంతమంది తమ ఉనికి కాపాడుకోవడానికి సంచలనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నేతలు చేసిన అరాచకాన్ని ఏపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. చట్టం ప్రకారం కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఉద్దేశపూర్వకంగా నియోజకవర్గంలో గొడవలు సృష్టించేందుకు అబ్బయ్య చౌదరి ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ నేతలు అలా చేస్తుంటే మేము చూస్తూ ఊరుకోనే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. ఘటనపై విచారణ చేపట్టి కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారని పేర్కొన్నారు. వాళ్లది దొంగల పార్టీ. మీకు సంస్కారం లేదు కాబట్టే సంస్కార హీనులుగా ప్రవర్తించారని దుయ్యబట్టారు.

# ఎన్నాళ్లకెళ్లకు.. గ్రూప్2 మెయిన్ పరీక్షపై ఏపీపీఎస్సీ కీలక ప్రకటన

అమరావతి,ఫిబ్రవరి13:ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసింది. త్వరలో నిర్వహించనున్న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను గురువారం (ఫిబ్రవరి 13) విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులు ముందుగానే డౌన్‌లోడ్ చేసుకుని అందులోని సూచనలను పాటించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష జనవరి 5వ తేదీన నిర్వహించవల్సి ఉంది. కానీ అప్పట్లో మెగా డీఎస్సీ హడావిడిలో ఈ పరీక్ష నిర్వహణ సాధ్యంకాదని కమిషన్ వాయిదా వేసింది. అయితే నాటకీయ పరిణామాల దృష్ట్యా మెగా డీఎస్సీ ప్రకటన వెలువడకపోగా మరింత ఆలస్యమైంది. ఇందుకోసం వాయిదా వేసిన గ్రూప్ పరీక్ష కూడా చాలా రోజుల వరకు వాయిదా పడింది. మరోవైపు టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాలన్నీ బిజీగా మారనున్నాయి. అందుకే ఈ పరీక్షలన్నింటికంటే ముందుగానే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని భావించిన కమిషన్.. ఆ మేరకు ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఫిబ్రవరి 23న మొత్తం 13 జిల్లా కేంద్రాల్లో జరగనున్నాయి. పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, పేపర్ 2 పరీక్ష సాయంత్రం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనుంది. కాగా గత ప్రభుత్వ హాయంలో గతేడాది డిసెంబర్ 7న గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను విడుదల చేయగా.. అనంతరం రెండు నెలల వ్యవధిలోనే అంటే ఈ ఏడాది ఫిబ్రవరి 25న ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు 4,83,535 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,04,037 మంది పరీక్షకు హాజరయ్యారు. ఏప్రిల్ 10న గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. ఇందులో 92, 250 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పటి వరకూ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష తేదీని రెండు సార్లు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 23వ తేదీన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది.

# ఫాస్టాగ్‌లో కొత్త నిబంధనలు అమలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13: టోల్ రహదారులపై టోల్ వసూలు కోసం ఉద్దేశించిన ఫాస్టాగ్ లావాదేవీలకు సంబంధించి నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ముఖ్యంగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఫాస్టాగ్ వినియోగదారులకు కొత్తగా '70 నిమిషాల' వ్యవధిని నిర్దేశించింది. నిర్దేశిత సమయంలో బ్లాక్‌లిస్ట్‌లోంచి వైదొలగడంలో విఫలమైతే డబుల్ ఫీజు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు జనవరి 28నే ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఫాస్టాగ్‌లో తగిన బ్యాలెన్స్ లేకపోతే ఆ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. టోల్‌ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ సేపు ఫాస్టాగ్ ఇన్‌యాక్టివ్‌లో ఉంటే కోడ్ 176 ఎర్రర్‌ను చూపి లావాదేవీని తిరస్కరిస్తారు. అలాగే, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇన్‌యాక్టివ్‌లోకి వెళ్లినా ఇదే కారణంతో లావాదేవీని తిరస్కరిస్తారు. ఇలాంటి సందర్భంలో పెనాల్టీ కింద రెట్టింపు టోల్ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క బ్యాలెన్స్ మాత్రమే కాదు.. కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం, ఛాసిస్ నంబర్‌కు, వెహికల్ నంబర్‌కు మధ్య పొంతన లేకపోవడం వంటి కారణాలతో ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది.

# మాజీ ఎమ్మెల్యే నేరాలు అంతాఇంతా కావు

### వైసీపీ పాలనలో వంశీ అనేక దాడుల్లో నేరస్తుడు : కొనకళ్ల నారాయణరావు



అమరావతి,ఫిబ్రవరి13: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఓ విధ్వంసకారుడని ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. వల్లభనేని వంశీ అరెస్టు నేపథ్యంలో గురువారం టీడీపీ కార్యాలయంలో కొనకళ్ల నారాయణరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 2023లో గన్నవరం టీడీపీ కార్యాలయంపై వల్లభనేని వంశీ దాడి చేయించి విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. అనేక మంది టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టించి వేధించారని అన్నారు. టీడీపీ కార్యాలయంపై ఆయనే దాడి చేయించి టీడీపీ నేతలను అరెస్ట్ చేయించారని చెప్పారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ మహిళా నేతలను కూడా జైలుకు పంపించారని మండిపడ్డారు. గన్నవరంలో వంశీ అరాచకాలు అన్నీ ఇన్నీ కావని చెప్పుకొచ్చారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కొన్ని వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. వల్లభనేని వంశీపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించాడని ధ్వజమెత్తారు. సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లభనేని వంశీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు.వల్లభనేని చరిత్ర మొత్తం నేరమయం : ఎంవీ ప్రణవ్‌గోపాల్ ఒక నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు మరో నేరానికి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాల్పడ్డారని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ చెప్పారు. వంశీ గత చరిత్ర అంతా నేర మయమని ఆరోపించారు. జగన్ గ్యాంగ్‌లో చేరి అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. దళిత యువకుడు సత్యవర్ధన్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లభనేని వంశీ అరెస్టు జరిగిందన్నారు. ఈ అరెస్టును ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రణవ్ గోపాల్ చెప్పారు. వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు : నాదెండ్ల బ్రహ్మం వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైందని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం తెలిపారు. వంశీ , దేవినేని అవినాష్ , కొడాలి నాని చీడపురుగులు అని విమర్శించారు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దుర్మార్గులు దాడి చేశారని మండి పడ్డారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగిందని చెప్పారు. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు.నారా లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుందని చెప్పారు. వంశీ, వంశీ అనుచరులు తన ఇంటిపైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని నాదెండ్ల బ్రహ్మం కోరారు.

# రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు

### ప్రభుత్వ వైఫల్యాలపై మండలిలో ప్రశ్నిస్తా : బొత్స సత్యనారాయణ

అమరావతి,ఫిబ్రవరి13: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని, ఎప్పుడు అక్రమ కేసులు పెడదామా అని ఎదురుచూస్తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీపై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసు వెనక్కు తీసుకుంటే మళ్ళీ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని.. ఇలాంటివి రాజకీయాలలో సరికాదని పేర్కొన్నారు. ఋషికొండ భవనాలు ప్రభుత్వ కట్టడాలు...నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మండలిలో ప్రశ్నిస్తామని.. శాసనసభ విషయంలో పార్టీ వైఖరిని తమ వాళ్ళను అడిగి చెప్తానని.. తనకు తెలియని విషయాన్ని తెలుసుకొని చెప్తానని అనడంలో తప్పు లేదు కదా అని బొత్స అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసుకోలేకపోయారని బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంకా వేసవి రాకుండానే పవర్ కట్స్ విధిస్తున్నారని, వైసీపీ హయంలో స్కూల్స్ మూసేసారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు ఫైల్స్ క్లియరింగ్ ఎందుకు ఆలస్యం అవుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు కదా అని బొత్స ప్రశ్నించారు. ఇప్పటికీ ఒక సిలెండర్ మాత్రమే ఇచ్చారని...తల్లి కి వందనం ఇస్తామని అంటున్నారని.. రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవడం లేదని, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. గత 5 ఏళ్లలో జరిగిన దాని కంటే..ఈ 9 నెలల్లో ఎక్కువ జరిగాయని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప,.. చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. మండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామన్నారు. గత టీడీపీ, వైసీపీ హయంలో భూకుంభకోణంపై వేసిన సిట్ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.



# మా సమస్యలను పరిష్కరించండి

### 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

### నితిన్ గడ్కరీకి లారీ ఓనర్స్ అసోసియేషన్ వినతి

విజయవాడ,ఫిబ్రవరి13: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి లేఖ రాశారు. లారీలపై ఆధారపడి లక్షలాది మంది జీవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలు అమలైతే దేశవ్యాప్తంగా వాహన యజమానులు, డ్రైవర్లకు తీవ్రమైన ఇబ్బందులను కలుగుతాయని ఈ నేపథ్యంలోనే కేంద్రం తీసుకొచ్చిన 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతు ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరి లేఖ రాశారు. ఈనెల 7న కేంద్ర ప్రభుత్వం 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంట్లో 12 సంవత్సరాల పైబడిన వాహనాలపై తీవ్రమైన పరిమితులు విధించబడ్డాయి. దీనివల్ల లారీలపై ఆధారపడి జీవిస్తున్న వారికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కేంద్రం తీసుకొచ్చిన 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వల్ల సంభవించే సమస్యల పరిష్కారానికై లారీ ఓనర్స్ లేవనెత్తిన డిమాండ్స్ చూసినట్లైతే.. లక్షలాది మంది ఓనర్-కమ్- డ్రైవర్లు తమ వాహనాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నిబంధనలు అమలైతే వారు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉంటుంది. వారి కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. పాత వాహనాలను నిషేధించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు రవాణా ఛార్జీలు పెరిగి ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ఖఆ÷ూ, ఇతర ప్రజా సేవలకు అంతరాయం కలుగుతుంది. ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ం÷ూ పూర్తిగా రద్దు చేయాలి లేదా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో నడిపేలా చూడాలి. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం వాహన యజమానులపై ఆర్థిక దోపిడీకి దారితీస్తోంది. కొత్త నిబంధనల వల్ల లక్షలాది వాహన యజమానులు ఆర్థికంగా నష్టపోతారు, వారిపై అదనపు భారం పడుతుంది. వాహన యజమానులు ఇప్పటికే అతిగా వసూలు చేస్తున్న టోల్ చార్జీలపై అసంతృప్తిగా ఉన్నారు. కొత్త నిబంధనలు మరింత భారం పెంచి కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచే ప్రమాదం ఉంది. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో సంవత్సరముల వారీగా విధించిన అధిక ఫిట్నెస్ ఫీజులను పూర్తిగా తొలగించాలి. బదులుగా చిన్న, మీడియం వాహనాలకు 500లు, హెవీ గూడ్స్/ప్యాసింజర్ వాహనాలకు రూ.1,000లు ఫీజును మాత్రమే నిర్ణయించాలి. కేంద్ర ప్రభుత్వాన్ని ఈ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు చేయాలని లేదా వాహన యజమానులకు ఆర్థిక భారం పడకుండా సవరించాలని ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు. లక్షలాది మంది ప్రజల జీవనోపాధికి సంబంధించిన దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# తిరుమలలో ప్రైవేట్ హోటల్‌కు అనుమతిపై మాట్లాడరేం

### ఇదేనా పవన్ సనాతన ధర్మ పరిరక్షణ: భూమన విమర్శలు

తిరుపతి,ఫిబ్రవరి13 సనాతన ధర్మంకు విఘాతం కలిగితే తాను ముందు ఉంటానని చెప్పిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ప్రశ్నించారు. తిరుమలలో ఓ ప్రైవేట్ హోటల్‌కు అనుమతులివ్వడంపై హిందూ సంఘాలు పోరాటం చేస్తున్నా.. పవన్ మౌనంగా ఉండడంపై భూమన మండిపడ్డారు. అలాగే కేరళలో తిరుమల లడ్డూపై పవన్ చేసిన వ్యాఖ్యలపైనా అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తిరుపతిలో గురువారం ఉదయం భూమన మీడియాతో మాట్లాడుతూ.. ' కిందటి ఏడాది సెప్టెంబర్ 20 తేదీన తిరుమలడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిలో ఆవు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. అయితే.. నిర్ధారణ కాకుండా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నియమించిన సీబీఐ సిట్ రిపోర్ట్‌లో ఎక్కడా 'నిర్ధారణ' అనే విషయం ప్రస్తావించలేదు. కేరళకు వెళ్లి.. తిరుమల లడ్డూ గురించి తప్పుగా మాట్లాడారు. ఇది మాపై వేస్తున్న నింద కాదు.. స్వయంగా వెంకటేశ్వర స్వామి మీద వేస్తున్న నింద. మా హయాంలో అయోధ్యకు పంపిన లక్ష లడ్డూలు కల్తీ నెయ్యితో చేసినవని పవన్ అన్నారు. లడ్డూలో కాదు.. కల్తీ మీ బుర్రలో జరిగింది. సౌరవ్ బోరా అనే ప్రస్తుత పాలక మండలి సభ్యుడు రూ. 30 లక్షలు ఖర్చు చేసి లక్ష లడ్డూలు తయారు చేయించారు. ఇప్పుడు ఆయన్ని కూడా అరెస్టు చేయించండి.

# సమగ్రమైన దర్యాప్తు తో ప్రాపర్టీ కేసులు త్వరితగతిన ఛేధించాలి

### .నేర ఛేధన లో సీసీ కెమెరాలు కీలకం.

### జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్.




శ్రీకాకుళంఫిబ్రవరి 12. సమగ్రమైన దర్యాప్తు తో ప్రాపర్టీ కేసులు త్వరితగతిన ఛేధించి,కేసు ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు పోలీసు అధికారులకు దిశ నిర్దేశాలు చేశారు.నేరాలు ఛేధించడం, నియంత్రించడం లో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని, ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఒక్క గ్రామంలో, కూడళ్లలో, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వర్చువల్ ద్వార జిల్లా వ్యాప్తంగా ఉన్న డీఎస్పీలు, సిఐలు ,ఎస్సై లతో చైన్ స్నాచింగ్,వాహనాల థెఫ్ట్, ఆలయాలు దొంగతనాలు, పగటి పూట,రాత్రి సమయంలో జరిగే నేరాలు,సీసీ కెమెరాలు ఏర్పాటు,తదితర ప్రాపర్టీ నేరాలపై జిల్లా ఎస్పీ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రాపర్టీ గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసులు నమోదు దర్యాప్తు పెండింగ్,కేసుల దర్యాప్తులో సాధించిన ప్రగతి,ముద్దాయిల అరెస్టు మొదలైన అంశాలు గూర్చి ఎస్పి ఆరా తీసి, అపరిష్కృతంగా ఉన్న కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పురోగతి సాధించాలని,ప్రతి పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల్లో లాస్ట్ ఆఫ్ ప్రాపర్టీ, రీకవరీ ఆఫ్ ప్రాపర్టీ కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో భాగంగా ఇటీవల జైలు నుంచి విడుదల అయిన నేరస్థులు కదలికలు, సీసీ కెమెరాలు,ఇతర భౌతిక ఆధారాలు,సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేరస్తులను గుర్తించి వేగవంతంగా కేసులు ఛేధించాలన్నారు.నేర ప్రవృత్తి, తరహా,విధానం బట్టి నేరస్తులను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా దర్యాప్తు చేపట్టి, ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పీ తెలిపారు ప్రత్యేక బృందాలు తో పాత నేరస్తులు,అనుమానిత వ్యక్తులు వారి జీవన విధానం, కదలికలు పై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ప్రాధాన్యత గురించి వివరించి వ్యాపార , గృహ సముదాయాలు,ఆలయాలు వద్ద స్వతహాగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలన్నారు.హ్యూమన్ ఇంటెలిజెన్స్ తో పాటు నేరాలు చేదురించేదించడంలో సీసీ కెమెరాలు ఒక కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు.దొంగతనాలు ఇతర ప్రాపర్టీ నేరాలను నియంత్రించడానికి గస్తీని ముమ్మరం చేయాలన్నారు. నేరాల కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.(క్రైమ్ అగైనస్ట్ ఉమెన్) మహిళలు, మైనర్ బాలికలపై జరిగే నేరాలు, కేసులు నమోదు దర్యాప్తు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ ఆరా తీసి, నిర్ణీత గడువులోగా ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేయాలని సూచించారు.చాలా కాలం పెండింగ్లో ఉన్న ఎన్బిడబుల్యు ను వీలైనంత త్వరగా అమలు చేసి సంబంధిత వ్యక్తులను కోర్టులో హాజరు పరచాలన్నారు.రానున్న లోక్ అదాలత్ లో రాజీ పడేందుకు అవకాశం ఉన్న కేసులను గుర్తించి ఎక్కువ మొత్తంలో కేసులు డిస్పోజు అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులు ను జిల్లా ఎస్పీ సూచించారు. ప్రతీ రోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధానంతో మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ రహిత డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, న్యూసెన్స్ కేసులు నమోదు చేయాలని,అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులు ను జిల్లా ఎస్పీ అదేశించారు.ఈ జూమ్ కాన్ఫరెన్స్ నందు జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ తోపాటు డిసిఆర్బి సిఐ శ్రీనివాసరావు, సైబర్ సెల్ సీఐ శ్రీనివాస్,ఎస్సై లు కోటేశ్వర రావు,గోవింద రావు,పాల్గొన్నగా జిల్లాలో డీఎస్పీలు సిఐలు, ఎస్సైలు వారి వారి పోలీసు స్టేషన్లు, కార్యాలయాలు నుంచి వర్చువల్ ద్వారా పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు జనసేన పార్టీ లో చేరిక



కర్నూలు(విజయ సారథి):నంద్యాల జిల్లా రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ జి.పి సుధ మోహన్ రెడ్డి గారు జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి గురువారం జనసేన పార్టీలో చేరారు. వారికి కర్నూల్ నగరం స్థానిక బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ శ్రీ చింతా సురేష్ బాబు గారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేస్తూ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నంద్యాల నియోజకవర్గ నాయకులు శ్రీ పిడతల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వేసిన పంట వివరాలను 'ఈ పంట' నందు కచ్చితంగా నమోదు చేయాలి

### సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం(విజయ సారథి):రైతులు వేసిన పంట వివరాలను 'ఈ పంట' నందు కచ్చితంగా నమోదు చేయాలని సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు.గురువారం వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ఈ పంట సూపర్ చెక్ లో భాగంగా అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డిలోని ఆ గ్రామ రైతు కే .రవి ,తండ్రి పెద్ద వెంకట స్వామి చెందిన సర్వేనెంబర్ 192-4 లోని1.095 ఎకరాల విస్తీర్ణంలో వేసిన మొక్కజొన్న పంటను సంయుక్త కలెక్టర్ పరిశీలించారు.×ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు ఈ పంట నందు రైతులు వేసిన పంట వివరములను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. అలాగే వారికి వ్యవసాయ శాఖ తరపున అందుతున్న పథకాల గురించి తెలియజెప్పాలన్నారు.రైతులకు ఎరువుల వాడకం గురించి కూడా అవగాహన కల్పిస్తూఎప్పటికప్పుడు రైతులకు అండగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిని జెసి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం మండల వ్యవసాయ అధికారి, గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగింత

### నిజాయతీని చాటుకున్న మక్బూల్ ను అభినందించిన .... కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్



కర్నూలు(విజయ సారథి):గురువారం కర్నూల్ పాత బస్టాండ్, పెద్ద పడకన కు చెందిన మక్బూల్ మసీదుకి పోయి నమాజ్ చేసుకొని వస్తూ ఉంటే దారిలో ఒక మొబైల్ ఫోన్ దొరికింది.కర్నూలు , ఎర్రబురుజుకి చెందిన మహేశ్వర ఆచారి ఓల్డ్ ఆంధ్రబ్యాంకు దగ్గర తన పిల్లలతో బయటకు వెళ్ళినప్పుడు మొబైల్ పోగొట్టుకున్నాడు.బాధితుడు మహేశ్వర ఆచారి వివరాలను పోలీసులు తెలుసుకున్నారు. బాధితుడైన మహేశ్వ ఆచారిని కర్నూలు డిస్పీ కార్యాలయానికి పిలిపించి కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ గారి చేతుల మీదుగా మొబైల్ ఫోన్ ను అందజేశారు. నిజాయతీని చాటుకున్న మక్బూల్ ను కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ గారు అభినందించారు.

## సత్యవర్ధన్ కేసు ఉపసంహరించుకున్నా కేసులా

### వల్లభనేని వంశీ అరెస్ట్ దుర్మార్గం : జూపూడి ప్రభాకర్

అమరావతి,ఫిబ్రవరి13:కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ మండిపడ్డారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వంశీపై అక్రమ కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారని.. చట్టం మీ చుట్టం అనుకుంటున్నారా? అంటూ ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అక్రమ కేసులు, బెదిరింపులతో వైఎస్సార్‌సీపీ నేతలను భయపెట్టలేరు. వంశీ 24 గంటల్లో బయటకు వస్తారు. కుట్రలతో చేస్తున్న మీ చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిదికాదు. టీడీపీ నేతలు గూండాల్లా బరితెగిస్తున్నారు. వైఎస్సార్‌పీ కేడర్‌ను భయపెట్టాలని చూస్తున్నారు. సత్యవర్ధన్ నిజం చెప్పినా తప్పుడు కేసులు పెడుతున్నారు. సత్యవర్ధన్ ఉపసంహరించుకున్న కేసులో వంశీ అరెస్ట్ ఏంటని అంటూ జూపూడి ప్రభాకర్ ప్రశ్నించారు. 'తనతో తప్పుడు కేసు పెట్టించారని సత్యవర్ధన్ కోర్టులో జడ్జి ముందే చెప్పాడు. రాష్ట్రంలో రాతియుగం నాటి పాలన సాగుతోంది. కోర్టులు, చట్టాలు అంటే కూటమి ప్రభుత్వానికి లెక్కలేదు. కొందరు పోలీసులు చట్ట వ్యతిరేకంగా పని చేస్తున్నారు.

## క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ గారిని మాజీ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గారిని అభినందన ఆశీర్వాద సత్కారం

విశాఖపట్నం(విజయ సారథి):డాక్టర్ బొల్లివరపు జాన్ వెస్లీ మాజీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు కార్యాలయంలో క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు రెవరెండ్ శామ్యూల్ అరుణ్ కుమార్ వారి బృందం మర్యాదపూర్వకంగా కలుసుకొని కొద్ది దినముల క్రితం వారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుగా నియమించి నందులకు పాస్టర్స్ మరియు నాయకులు ఉత్తరాంధ్ర శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం నుండి ఆశీర్వాద సత్కారము ,అభినందనలు ప్రార్థనలు చేసి ఉన్నారు .ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రిస్టియన్ మైనారిటీ పలు సమస్యల గురించి శ్యామల అరుణ్ కుమార్ చర్చించారు. వాటిని మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకుని




వెళ్లాలని కోరారు .పాస్టర్స్ గౌరవ వేతనాలు ,బరియల్ గ్రౌండ్స్ ప్రధానమైనటువంటి సువార్త పరిచర్య చేయుచున్న వారి పైన దాడులు వాటి పైన దృష్టి పెట్టాలని కోరారు. ఇవన్నీటికీ సానుకూలంగా స్పందించి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ క్రైస్తవ మైనారిటీల పక్షంగా జగన్మోహన్ రెడ్డి గారు మరియు నాకు ఇచ్చిన ఇంత పెద్ద బాధ్యతను మీ ప్రార్థనలు దైవ కృప ద్వారా నిర్వహిస్తానని తెలియజేశారు,.ఈ కార్యక్రమంలో రెవరెండ్ బాలరాజు మధురవాడ, రెవ్ ప్రకాష్ ఆరిలోవ, రెవరండ్, మనోహర్ దొండపర్తి ,రెవరండ్ శామ్యూల్ పిన్ని లంకెలపాలెం, పాస్టర్ సాంసంగ్, పాస్టర్ అహరోను,రాజ్ రమేష్ ,ధనలక్ష్మి మొదలగువారు హాజరుయ్యారు

## ఏపీ పీఈటీ ఎస్ఏ పీఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలలో విజేత ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి...

– నంద్యాల జిల్లా డోన్ పట్టణం జడ్.పి.హెచ్.ఎస్ ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి ఇటీవలే ఏపీ పీఈటి. ఎస్ఏ పీఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి సెమినరీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు వివిధ పోటీలు నిర్వహించడంతో నంద్యాల జిల్లా డోన్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి బ్యాడ్మింటన్ క్రీడా పోటీలో ద్వితీయ స్థానం నిలిచి నంద్యాల జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంతో జిల్లా పిఈటి అధ్యక్షులు కార్యదర్శిలు జోసెఫ్ లక్ష్మయ్య, చందు నాయక్, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, నంద్యాల జిల్లా కార్యదర్శి రవికుమార్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు శంకర్, దేవానంద్, విష్ణువర్ధన్ రెడ్డి, సంజప్ప, మరియు వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తూ హర్షవ్యక్తం చేశారు



## పిడియస్ యు(పిడిఎసు) విలీన సభను జయప్రదం చేయాలని ఆత్మకూరు పట్టణంలో పోస్టర్లు ఆవిష్కరణ




ఆత్మకూరు.1974 అక్టోబర్ 12న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు తన 50 ఏళ్ల అర్ధ శతాబ్ద ఉత్సవాలను ఘనంగా జరుపుకుంది. 2013లో రెండుగా చీలిన పిడిఎస్ యు, ప్రస్తుతం రెండు కార్యవర్గాలు నెల్లూరు నగరంలో ఈనెల 14న విలీన సభ నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులతో కలసి పోస్టర్లు ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు(ఖఆూజ)రాష్ట్ర ఉపాధ్యక్షులు ూఐ.జునైద్ బాషా మాట్లాడుతూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం చరిత్రలో ఇదిక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు.ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుం దన్నారు. దీని ద్వారా దేశంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామనారు.దేశంలో నిరుద్యోగం, అవినీతి పెరిగిపోయిందన్నారు .యూజీసి నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులుగా నిలయాలుగా మార్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. కావున నెల్లూరు నగరంలో 14న జరిగే పిడియస్ యు సంస్థల విలీన సభకు విద్యావంతులు మేధావులు విద్యార్థులు యువత ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు పట్టణ నాయకులు రంజిత్, శ్రీనివాసులు, రఫీ,యాకుబ్ మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు రేవతి ఎంపిక...

### జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏపీ రెడ్డి...

నంద్యాల జిల్లా ఉమ్మడి కర్నూల్ మరియు నంద్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున ఇటీవలే ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో మా నంద్యాల జిల్లా క్రీడాకారిణి రేవతి పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని ఉమ్మడి కర్నూలు జిల్లా మరియు నంద్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ ఏపీ రెడ్డి తెలియజేశారు ఐదు సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూల్ నంద్యాల జిల్లా అసోసియేషన్కు తరపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటూ ఎన్నో జాతీయస్థాయి జూనియర్ పోటీలలో పాల్గొని నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చిన రేవతి గారిని ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లా కబడి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం అదేవిధంగా ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని పానిపట్ లో జరిగే సీనియర్ నేషనల్ లో కూడా మంచి ప్రతిభ చూపి నంద్యాల జిల్లాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కబడ్డీ అసోసియేషన్ తరపున క్రీడాకారుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాంఇట్లు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుఅదేవిధంగా ఇటీవలే తూర్పుగోదావరి జిల్లా





రావులపాలెంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో యుగంధర్ మంచి ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అదేవిధంగా జాతీయస్థాయికి ఎంపికైన యుగంధర్ 50వ హరిద్వార్ లో జరిగిన జాతీయస్థాయి కబడ్డీ జూనియర్ పోటీలలో పాల్గొని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహించడం జరిగింది జాతీయస్థాయిలో పడిన యుగంధర్ ను కబడ్డీ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు అభినందించారు

## 8.40 లక్షలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం తుమ్మిగనూరు గ్రామంలో దాదాపు 8.40 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ మోహన్ పాల్గొన్నారు.వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ రెడ్డి గురువారం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు యంపిపి ఈరన్న,ఈఓపీఆర్డీ అరుణ్ రషీద్,పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ మాలిక్, సర్పంచ్ వారం ఈరన్నతో కలిసి కొబ్బరికాయ కొట్టి, పనులను ప్రారంభించారు.అనంతరం పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని సూచించారు.

## వికలాంగ బాల బాలికలను గుర్తించి వారికి తగు వైద్య పరికరాలు, చికిత్స ను మెరుగుపరుద్దాం



శ్రీకాకుళర్ ఫిబ్రవరి 13:గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వారి సూచనల మేరకు గౌరవ ఆర్ సన్యాసినాయుడు, కార్యదర్శి -కం- సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు వికలాంగ బాల బాలికలు ను గుర్తించే కార్యక్రమంలో జిల్లాలో గల పలు వైద్య, రెవెన్యూ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న సామర్థ్య శాఖ, విద్యాశాఖ, ఆఖీఆం, మున్సిపల్ కమిషనర్ పలు శాఖలతో మీటింగ్ ను ఏర్పాటు చేశారు. జిల్లాలో గల 0 నుండి 19 సంవత్సరాలు లోపు గల బాలబాలికలలో వికలాంగులను గుర్తించి వారికి తగు వైద్య సదుపాయాలు సమకూరేలా ప్రయత్నించాలని గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. అలాగే వారి యొక్క స్థితిగతులను వెంటవెంటనే తెలుసుకొని తగు వైద్య సదుపాయం అందేలా చూడమని చెప్పారు. వీటికి గాను క్రింద స్థాయి నుండి పనిచేయాలని తెలిపారు.

## సామాజిక ఆరోగ్యం అవసరం

### మెంటల్ హెల్త్ కౌన్సిలర్ రాజశేఖర్ తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు విజయకుమారి

శ్రీకాకుళం(ప్రజా సమాచార్)ఫిబ్రవరి 13:చిన్నారులకు సామాజిక, శారీరక ఆరోగ్యం ఎంతో అవసరమని మన జీవితంలో చాలా ముఖ్యమైనదని, మంచి మానసిక ఆరోగ్యం ఉంటే చదువు, జీవితం సులభంగా ఉంటుందని మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పొన్నాడ రాజశేఖర్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆర్ విజయకుమారి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ నేటి పిల్లలు రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్రను తెలిపారు. ఉన్నతమైన కెరీయర్‌ను విద్యార్థులు ఎన్నుకునేలా చేయడంలో తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు వహించాలో తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులను చిన్నారుల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సామాజిక ఆరోగ్యం కూడా చాలా అసరమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సామాజిక ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కౌన్సిలర్ శనివారం వరకు పాఠశాలలో ఉంటారని, వారిని వ్యక్తిగతంగా కూడా కలసి తమ సమస్యలుంటే పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశం అనంతరం చాలా మంది తల్లిదండ్రులు రాజశేఖర్‌ను కలసి వ్యక్తిగతంగా మాట్లాడారు. పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని పలువురు తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సమగ్రశిక్ష, ఎపీసీ, జీసీడీఓ, సహకారంతో నిర్వహించారని, వీలైనన్ని మరిన్ని ఎక్కువ సార్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పీఎంసీ చైర్మన్ సిద్ధార్థ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com